శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఇప్పుడు మంత్రిగారు చెబుతూ బోనసు సమస్య ఉంది. వారు వయెలెన్సు ఉపయోగించారన్నారు. కార్మికులు మేనేజిమెంటు పైన దాడిచేస్తే ఎంతమందికి దెబ్బలు తగిలాయి ? మిల్లుచెడగొట్టారా, అట్లాంటివి ఏమీ చెప్పకుండా ఊరికే బ్లేం చేయడం మేనేజిమెంటును సమర్థించే వైఖరి తీసుకున్నట్లు కనిపిస్తున్నది. శలవులు లేకుండా పని చేయించిన దానికి పరిహారం యివ్వలేదు. ఓవరు టైము పని చేయించినదానికి పరిహారం యివ్వలేదు. ఇవన్నీకూడా ఉన్నాయి. ఇవన్నీ దృష్టిలో తీసుకుని కమిషనరు రమ్మంటే రాలేదు. కమిషనరు చేసిన ఒప్పందాన్ని పాటించలేదు. కార్మికులను సస్పెండు చేశారు. కొంతమంది గూండాలను తీసుకువచ్చి కార్మికులను కొట్టించారు. కార్మికులపైన బ్లేము పెట్టి మేనేజిమెంటును సమర్థించే వైఖరి మంత్రిగారిలో కనిపిస్తున్నది. చాలా యిన్‌ఫ్లుయెన్సు ఉన్నట్లుగా వినికిడిగా ఉన్నది. దయచేసి శ్రద్ధతీసుకుని సరియైన పరిష్కారం చేయకపోతే స్వయముగా మనమే యింకా గందరగోళమును సృష్టించిన వారము అవుతాము.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :— నా అంతవరకు సందేహం యేమి వద్దారో అంతవరకు క్లారిఫికేషను చేయదలచుకున్నాను. మళ్లాచెబుతున్నాను. కన్సీలియేషను గాని ఉభయులకు సామరస్యము కుదిరించాలని గాని ఒక పక్షాన్ని తిడితే సామరస్యము కుదురదు. అది కూడా జ్ఞాపకం పెట్టుకోవాలి. నేను రెండు పక్షాలు యేమి వాదిస్తున్నవీ చెప్పాను. గాని నా ఒపినియను చెప్పలేదు. వచ్చిన భోగట్టా ప్రకారం రెండు పక్షాలు యేమి క్లెయిము చేస్తున్నారో ఒకరిపైన ఒకరు యేమి అంటున్నారో చెప్పాను. పోలీసు చర్య విషయంలో యెప్పటికి ఒక అలవాటు అయినది. పోలీసు యే చర్య తీసుకొన్నా అదంతా పక్షపాతమని అబద్ధమని మాట్లాడడము సరియైన పద్ధతికాదు. ఫ్యాక్టరీ బయట జరిగిన వాటికి మేనేజిమెంటుకు సంబంధం యేమిటన్నారు. మేనేజిమెంటుకు చెందిన కార్యకలాపాలను గురించి ఉద్యోగుల పనుల గురించి బయటజరిగినా తప్పక మేనేజిమెంటు లక్ష్యం యివ్వవలసి ఉంటుంది. కాంపౌండు బయట జరిగితే లక్ష్యము యివ్వకూడదనేది సరియైన వైఖరి కాదు. కార్మికులను మిస్‌లీడు చేసినవారము అవుతాము. వారికంటె.

యెక్కువ సిన్సియరుగా సామరస్యము కుదిరించడానికి ప్రయత్నం చేస్తాము. కన్సిలియేషను అంటే యిక్కాళ కన్సిలియేషను ఫెయిల్యూరు అయినది అడ్జుడికేషనుకు పంపవచ్చునని రిపోర్టు పంపవచ్చు. దానివల్ల లేబరుకు లాభము లేదు. రత్నసభాపతిగారు కన్సిలియేషను చేయాలన్నారు; i. e. extra efforts to bring about compromise అని వారు దృష్టిలో పెట్టుకోవాలి.

re : REFUSAL TO RECRUIT PERSONS FROM ANDHRA PRADESH BY THE MANAGEMENT OF CEMENT FACTORY PALAKURTHI, PEDDAPALLI, TALUK,

శ్రీ జె. నుల్లారెడ్డి :— అధ్యక్షా. తమద్వారా నేను శ్రామిక మంత్రిగారి దృష్టికి ఒక ముఖ్యమైన విషయాన్ని తేదలచుకున్నాను. బిర్లాగారు కేశవరం సిమెంటు యిండస్ట్రీసును కరీంనగరం జిల్లా పెద్దపల్లి తాలూకా, పాలకుర్తి దగ్గర ఒక సిమెంటు ఫ్యాక్టరిని నెలకొల్పినారు. మేనేజిమెంటు మన ఆంధ్రులకు technical గాని, non-technical గాని ఎవ్వరికి ఉద్యోగాలు ఇవ్వడము లేదు. మన దగ్గర చాలమంది B. E. pass అయినవారు electrical, mechanical civil గాని వున్నారు. మంత్రిగారు ఏదైన భోగట్టా తెప్పిస్తే తెప్పించవచ్చు. అది private management కాబట్టి సరియైన అంకెలు అందచేశారు అనే నమ్మకము నాకు కల్గడము లేదు. ఈ ఫ్యాక్టరీ వారు నిబంధనలను అనుసరించేటట్లు చూడాలి. బిర్లాకు సంబంధించిన బంధువులను personnel గా పెట్టుకొన్నారు. వారు ఏమి చేస్తున్నారంటే వారి దగ్గర బంధువులను తెచ్చుకొని వారికి ఉద్యోగాలు ఇస్తున్నారు. నామమాత్రముగా 3. 4 మందికి చౌకిదార్ల ఉద్యోగాలు ఇచ్చారు. ఒకరిద్దరు మెకానికల్ ఇంజనీర్లను జూనియర్ ఇంజనీర్లగా పెట్టి వారికి స్వల్పవేతనము ఇస్తున్నారు. దిక్కులేని పక్షములో ఈ వేతనము ఒప్పుకొని పనిచేయాలికాని ఏ మాత్రము గౌరవము వున్న ఇంజనీరు అయినా అట్లా పనిచేయడానికి సిద్ధ పడరు. 97 శాతము వరకు రాజస్థాన్, కేరళ, బెంగాలు, నుంచి వచ్చి చేరిన ఉద్యోగులున్నారు. ఈ ఫ్యాక్టరీలో అనేక భాగాలున్నవి. డిపార్టుమెంటు వారీగా ఉద్యోగుల లిస్టు తెప్పిస్తే మన ఆంధ్రులు ఎంత మంది వున్నారనేది తెలుస్తుంది. ప్రాంతీయదృష్టితో మాట్లాడము లేదు. ఎవరైనా ఎక్కడైనా నౌకరి చేసే అవకాశము వున్నది. ఆంధ్రులు చదువుకొన్న వారు వున్నా qualifications లేకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఉద్యోగాలు చేస్తూవుంటే బాధాకరముగా వుంటుంది. మన ప్రభుత్వములో వున్న ఆఫీసర్లకు అండగా చేరి వారి పనులు వెళ్ళదీసుకోడానికి వారి బంధువులను మన దగ్గర చేర్చి లెక్కలు చూపిస్తున్నారు. అందువల్ల ఒక నిబంధనావళిని తయారుచేసి వారు ఏ ఉద్యోగులను నియమించబోతున్నారో ప్రకటించేటట్లు చేయాలి అని మనవి చేస్తున్నాను.

శ్రీ కొండా లక్ష్మన్ బాపూజీ :—అధ్యక్షా. లేబర్ ఆఫీసరు కరీంనగర్, వెళ్లి వివరాలు సేకరించి అందించిన రిపోర్టు ఆధారముగా, State కు చెందిన, బయట రాష్ట్రాల నుంచి వచ్చిన ఉద్యోగుల సంఖ్య ఈ విధంగా వున్నది. Technical

staff higher cadres లో ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన domiciled 28 outsiders 10; lower caders ఆంధ్ర ప్రదేశ్‌కి చెందిన domiciled 44, బయట నుంచి వచ్చిన వారు ఒక్కరు కూడ లేరు. Non-technical officers, ఆంధ్ర ప్రదేశ్‌కి చెందిన domiciled 3, outsides 4 మంది Ministerial section లో A.P. domiciled 22 అయితే, outsiders 3 మంది మాత్రమే వున్నారు. కలాసీలు, watchmen. మజ్దూర్లు, ఆంధ్ర ప్రదేశ్ domiciled 148 వుంటే outsiders 19 మంది వున్నారు. 281 ఉద్యోగులలో 38 మంది బయట నుంచి వచ్చిన వారు వున్నారు. వారు జీతాల విషయములలో, treatment విషయములో మల్లారెడ్డి గారు చెప్పారు. Call attention notice లో ఈ పాయింట్సు తేనందువల్ల ప్రత్యేకముగా information తెప్పించడము జరుగలేదు. ఈ figure note చేసుకొని ఆ ప్రాంతము వారి ప్రాంతమయినందున verifiy చేసుకోవచ్చు. అవసరము వుంటే మా ఆఫీసర్ల సహాయము ఇస్తాను. Incorrect report management ఇస్తే దాని విషయములో తగుశ్రద్ధ వహించగలము చర్య తీసుకొంటాము. Private establishments లో కూడా state people కి preference ఇవ్వాలనేది ప్రభుత్వ జనరల్ పాలసీ. ఈ విధంగా ఇవ్వడము జరుగుతున్నది. అక్కడక్కడ కొంత favourtism జరగడము సహజము Private management అన్నప్పుడు వారికి చెందిన వారిని కొంత మందిని పెట్టుకోవడము సహజము. వారందరిని పెట్టుకొన్నా objection లేదు. కాని inproportionate గా వుండకూడదు అనే అభిప్రాయము మొదటి నుంచి వుంది. ఆంధ్ర ప్రదేశ్ వారు వేరే ప్రాంతాలలో ఉద్యోగాలలో వున్నారు. అదే విధంగా వేరే ప్రాంతాల వారు ఇక్కడకు వచ్చినా అభ్యంతరము లేదు. కాని అన్యాయము జరగకూడదనే భావము సభ్యులకు ఏదైతే వున్నదో అది ప్రభుత్వము జాగ్రత్తగా చూస్తుంది. ముఖ్యమంత్రి గారు స్వయముగా ఎప్పటికప్పుడు రిపోర్టులు తెప్పించుకొని ఆఫీసర్సులతో మాట్లాడి instructions యిచ్చి pursue చేయడం జరుగుతున్నది. ప్రత్యేకమైన case వుంటే ప్రభుత్వ దృష్టికి తెస్తే శ్రద్ధ వహించడము జరుగుతుంది.

re :–Dismissal of 27 workers by the management of Venkatachalapathi Cotton Mills-Tirupathi.

శ్రీ జి, శివయ్య :—అధ్యక్షా, తిరుపతి సమీపములో శ్రీ వెంకటాచలపతి కాటన్ మిల్సు వున్నవి. ఈ మిల్సులో కార్మిక సంఘాలు సంఘటితమై చాల చక్కగా పనిచేస్తూ వచ్చారు. Production ని పెంచాలని, ఈ మిల్సును ఆదర్శ ప్రాయముగా తీసుకోవాలని ప్రయత్నము చేస్తూ చక్కగా పనిచేస్తూ వచ్చారు. ఈ అదను చూసుకొని మేనేజిమెంటు 660 spindles పనిచేసే కార్మికులను వున్నట్లుండి 880 spindles పనిచేయాలని వత్తిడి చేయడము జరిగింది. Modern machinery ఏమీ లేదు కదా 660 spindles కష్టమవుతోంది. 880 spindles పనిచేయగము కష్టము, ఎవరైన experts ని తీసుకువచ్చి 880 spindles work చేసి చూపిస్తే అలా పనిచేయడానికి సిద్ధముగా వున్నాము అని కార్మికులు చెప్పడము, దానిమీద వివాదము రావడము,

చివరకు మిల్లువారే మిల్లును lock out చేసి, పని చేస్తే 880 spindles పనిచేయండి లేకపోతే బయటకు వెళ్ళండి అని lock out చేయడము జరిగింది. ఈ సందర్భములో లేబరు యూనియన్ లేబరు డిపార్టుమెంటుకు తెలియపరచినది. Assistant లేబరు కమీషనరు, గుంటూరు, లేబరు ఆఫీసరు నెల్లూరువచ్చి conciliate చేశారు. ఈ సందర్భములో నేను, సోదర సభ్యుడు ఈశ్వరరెడ్డిగారు జోక్యము చేసుకొని దాదాపు 4, 5 రోజులు కూర్చొని ఏదో విధముగా పరిష్కారము చేయాలని పట్టుపట్టి పరిష్కారము చేయించాము. ఈ పరిష్కారములో కార్మికులను retrench చేయకూడదని, 660 spindles యథాప్రకారముగా వుండాలని, victimisation చేయకూడదని వున్నవి. Lock out చేసిన period కి wages ఇవ్వాలని అడిగినపుడు దీనిని లేబరు కమీషనర్ తీర్పుకు వదలి పెట్టారని అనుకోవడము జరిగింది. తరువాత బాగానే సాగుతూవచ్చింది. ఎవరైతే 880 spindles పనిచేయము అని చెప్పారో వారిని victimise చేయాలని, యూనియన్ నిర్మూలము చేయాలని, workers బాగా పనిచేస్తున్నారు. కొంత మందిని తగ్గిస్తే యూనియన్ వుండదు అనే అభిప్రాయముతో 27 మంది కార్మికులను dismiss చేయడము జరిగింది. చాల చక్కగా పనిచేస్తున్నారు. 15 వ తేదీ లోపల వారిని చేర్చుకొనకపోతే సమ్మె ప్రారంభిస్తామని సమ్మె నోటీసును కార్మిక యూనియన్‌వారు యిచ్చారు. ఆ ప్రాంతములో కార్మికులు ఎక్కువగా వున్నారు. బాగా పని చేస్తున్నా కూడ management కి తృప్తి లేక ఎక్కువపని వారి నుంచి extract చేయడానికి అనవసరముగా interfere అయి provoke చేయడము జరిగింది. ఇది continue అయితే ప్రశాంతవాతావరణము దెబ్బతింటుంది. డిపార్టుమెంటువారు జోక్యము చేసుకొని దానిని పరిష్కారము చేయడానికి కృషి చేయాలని కోరుచున్నాను. శివయ్యగారు విపులంగా చెప్పారు. కోన్ వైండింగ్ డిపార్టుమెంటులో 22 మందిని ఎక్కువ ప్రెషర్ ఆఫ్ వర్క్ ఇచ్చి నిలపటం జరిగింది. According to principh of natural justice వారిని enquiry చేయకుండా ఒక్కసారి 22 మందిని తీసివేయటం విచారకరం. యూనియన్ తరఫున వారందరు పనిలోకి రావాలని చెప్పటం జరిగింది. కాని మేనేజిమెంటు వినలేదు. వెంటనే వారు స్ట్రయిక్ నోటీసు ఇవ్వటం జరిగింది. ఇన్ని సక్రమంగా చేసినా కూడా విక్టమైజ్ చేయటం, డిస్మిస్ చేయటంచాలా శోచనీయమైన విషయం. వీరి విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ :—అధ్యక్షా Statement తయారు చేసిన తరువాత మళ్లీ latest report వచ్చింది. దానిని కూడ ఆధారం చేసుకొని చెబుతున్నాను. 27-6-68 నాడు కార్మికుల పక్షం నుండి వారి డిమాండ్లు పరిష్కారం కాకపోతే 15 జూలై స్ట్రయిక్ చేయగలమని ఒక నోటీసు వచ్చింది. అది వచ్చిన తక్షణమే కన్సీలియేషన్ కార్యక్రమానికి కూడా పూనుకోవడం జరిగింది. గుంటూరు రీజినల్ అసిస్టెంటు కమీషనర్ ఈ విషయంలో పూర్తిగా శ్రద్ధ తీసికొన్నారు. 4-7-68 నాడు కొన్ని విషయాలపై ఎగ్రిమెంటుకుదిరింది.

4 డిస్మిస్డ్ వర్కర్స్‌ను తీసికోవటంలో కోన్ వైండింగ్ డిపార్టుమెంటును తిరిగి తెరవటంలో చర్చలుజరిగి—4 డిస్మిస్డ్ పర్సన్స్ విషయంలో ప్రస్తుతం రిఇన్స్టేట్ చేసే విషయంలో కారణం ఏమి చూపారంటే మా డిపార్టుమెంటు పక్షం నుండి ఎవరు మిస్‌బిహేవ్ చేశారని ఆఫీసర్స్ స్వయంగా witness గా వున్నప్పుడు విచారణ చేయకూడదు కనుక డిస్మిసల్ సరైనది కాదు అని చెబుతూ వారు ఒప్పుకొన్నారు. వారది consider చేసి withdraw చేసుకొంటామని indication ఇచ్చారు. యూనియన్ వారు కూడ agree అయ్యారు. కోన్ వైండింగ్ డిపార్టుమెంటు గురించి చర్చించారు. 18 మంది కార్యకర్తలు కోన్ వైండింగ్ డిపార్టుమెంటులో పని చేస్తున్నవారు—ఆ winding ఇలావుంది. చదువుతాను—"As regards the other demands, the management stated that 18 workers in the Cone Winding Department deliberately cut yarn and threw them out along with the waste yarn. This was discovered and the workers accepted their guilt. The workers expressed their regret and the management agreed to employ them" ఈ విధంగా 18 కార్యకర్తలు మిస్‌బిహేవియర్ కాదు. ఎకానమి ఎఫెక్ట్ అవుతుంది, డిస్‌లాయాల్టి కూడా అవుతుంది. కార్మికులు చేసింది తప్పుఅని ఒప్పుకొన్నారు. దానిని మన్నించి మేనేజిమెంటువారు వారిని ఉద్యోగంలోకి తీసికోటానికి ఒప్పుకొన్నారు. Union agreed to withdraw the damands మళ్లీ కన్సిలియేషన్ మీటింగు 10 నాడు fix అయింది. యింకా ఆఖోగట్టా నాకురాలేదు. బహుశః సమాధానంగా పరిష్కారం అవుతాయని ఆశిస్తున్నాను.

PAPERS LAID ON THE TABLE

Notifications issued under Section 3 of the Andhra Pradesh District Collectors (Power) Delegation Act, 1961.

Sri V. B. Raju:—I beg to lay on the Table copies of the notifications issued under Section 3 of the Andhra Pradesh District Collectors' (Powers) Delegation Act, 1961, in G.O Ms. No. 77, Revenue dated the 22nd January 1968 and published at pages 223-226 of the Andhra Pradesh Gazette dated the 15th February 1963, as required under section 5 of the said Act.

Amendments to the Andhra Pradesh Industrial Disputes Rules, 1958.

Sri Konda Lakshman Bapuji:—I beg to lay on the Table a copy of the amendments to Andhra Pradesh Industrial Disputes Rules, 1958, issued in G. O. Ms. No. 849, Home (Labour-I) Department, dated 1-6-68 as required by sub-section (4) of section 38 of the Industrial Disputes Act, 1947.

Housing Programmes for 1968-69, Budget Estimates for 1968-69 and Schedule of staff of the Andhra Pradesh Housing Board

Sri N. Chenchurama Naidu:—I beg to lay on the Table copies of the Housing Programmes for 1968-69, the Budget Estimates for

1968-69 and the Schedule of staff of the Andhra Pradesh Housing Board, as required under section 26 of the Andhra Pradesh Housing Board Act, 1956.

Mr. Deputy Speaker :---Papers are laid on the Table.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇది ఫిబ్రవరి 15 న గెజిట్‌లో పబ్లిష్ అయింది. తరువాత బడ్జెటు సమావేశం జరిగింది. తరువాత ఇప్పుడు సమావేశం అయ్యాము. ఇంత ఆలస్యం ఎందుకు అయింది? ఇక రెండవ విషయం. వారిచ్చిన list చూస్తే ఇప్పుడున్న జిల్లా కలెక్టరు ఏమి చేస్తాడు?— పేరుకే వుంటాడా?—అన్ని Powers D. R. O. కు ఇచ్చారు. మెజిస్ట్రేట్ కలెక్టరు చేశారా లేక యింకేమైనా అధికారాలు వున్నాయా?

శ్రీ వి. బి. రాజు :—ఎందుకు ఆలస్యం అయినదో కనుక్కొంటాను. రెండవది—మొన్న list పెట్టాము కలెక్టరు పవర్స్ ఏమిటి, P. A. పవర్స్ ఏమిటి D. R O. పవర్ ఏమిటి అనేవి. But the overall control is the Collector.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— Item No.—47 చూడండి. Directorate Powers కలెక్టరుకు ఇచ్చారున్నారు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :—మీరు ఎమెండ్‌మెంట్స్ ఇస్తే బాగుంటుంది కదా.

Sri Vavilala Gopalakrishnayya :—I have given so many amendments. I do not know what happened to their fate and my fate. ఎన్ని వున్నా Business Advisory Committee లో ఒప్పుకోలేదు. కలెక్టరుకు కోపరేటివ్ అధికారం ఇచ్చాను అంటారు. అది ఏమిటో చెప్పండి. Item 47—కోపరేటివ్ యాక్టు క్రింద.

శ్రీ వి. బి. రాజు :—మొత్తం Information ఇచ్చాము. I am not ready to say anything further.

Mr. Deputy Speaker :—He may not off hand give you any clarifications at this stage.

Sri Vavilala Gopalakrishnayya :—He is the authority. He is the Revenue Minister.

Sri V. B. Raju :—It is a *viva voce* examination for the Minister in this House.

శ్రీ ఆర్. మహానంద :—కలెక్టరుకు ఏ అధికారాలో రెవెన్యూ ఆఫీసరుకు ఏ అధికారాలు వున్నాయో వారికి తెలిసివుండాలి.

Mr. Deputy Speaker :— But he is not able to refresh his memory now.

శ్రీ ఆర్. మహానంద :—List ప్రకారం చూస్తే వారికి వున్నట్లున్నాయి. P. A. కు కలెక్టరుకు అన్నీ వున్నట్లున్నాయి.

శ్రీ వి. బి. రాజు :—ఈ డిస్కషన్‌కు ఏదైనా ఒక పద్ధతి ఏదైనా చెప్పండి I suggest that I will put it on the agenda for the discussion in the Consultative Committee, if necessary.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— కలెక్టరుకు ఏ అధికారాలు వున్నాయో చెప్పండి.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— బల్ల మీద పెట్టే కాగితాలు కాకుండా కొన్ని సందర్భాల్లో రిపోర్టులు వస్తున్నాయి. ముఖ్యమైనవాటి మీద అభిప్రాయాలు తెల్పటానికి అవకాశం కల్గటంలేదు. ఎమెండ్ మెంట్స్ ఇచ్చినా కూడా రావటం లేదు.

Mr. Deputy Speaker :— Please raise that question in the Business Advisory Committee and get a solution.

Sri Ch. Rajeswara Rao :—I will raise it. But it all depends upon the Leader of the House and the Speaker.

GOVERNMENT BILLS.

THE ANDHRA PRADESH (TELANGANA AREA) TENANCY AND AGRICULTURAL LANDS (SECOND AMENDMENT) BILL, 1968

Sri V. B. Raju :—Sir, I beg to move.

"That leave be granted to introduce." the Andhra Pradesh (Telengana Area Tenancy and Agricultural Lands (Second Amendment) Bill, 968,"

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వారు ఈ 47 వ Section కు సంబంధించి ఒక amendment తెస్తామన్నారు. కాని దానికి సంబంధించి total గా amendments తెచ్చారు, ఒక సంవత్సరం extension కు కూడా ఏర్పాటు చేశారు. ఈ యింతకుముందు తెస్తామన్న సవరణ ఏమైనది.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :—ఇది అప్పుడే చెప్పారు. Cabinet level లో discuss అవుతుందని చెప్పారు.

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, దీనిని Cabinet ఒప్పుకున్నది. So this repugnancy may actually be there in relation to the Ceiling Act. Section 26 of the ceiling Act కు వున్నటువంటి provision లో వున్నటువంటి విషయాలకిన్ని ఈ restrictions కున్నూ, 48, 49 సెక్షనులలో వున్నటువంటి restrictions కున్నూ యివే పరస్పర విరుద్ధంగా వుంటున్నాయి ఏమో అని చెప్పి కొద్దిగా తొందరపడకుండా ఇప్పట్లో అవన్నీ examine చేసి అసలు

అవసరమా అవి, అంతకంటె అసలు 47 సెక్షను తీసివేసి దానికే corresponding గా వీటిని amend చేయమన్నారు. అంటే దాని ప్రభావం పడే విషయా లను amend చేయమన్నారు. అటు మన Regional Committee వారుకూడా చర్చించారు; ఇక్కడ Assembly చర్చలలో కూడా అది వచ్చింది. సరే అట్లాగా అనుకొంటే ఈ చర్చ ఇక్కడకూడా వచ్చింది. ఇక్కడా అక్కడాకూడా సీలింగు యాక్టులోని 26 వ సెక్షను క్రింద వున్నటువంటి prohibition వర్తే వున్నదో అది దీంట్లో ఈ సెక్షనులో వున్నప్పుడు అవి repugnant అవుతాయా? దానికి విరుద్ధంగా వుంటాయా లేదా అనే విషయం. ఇది చాలా చిన్న విషయం. But any how the Cabinet and the Chief Minister had impressed upon the Revenue Department that they should do it expeaditiously and without any delay.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—దానికి ordinance తెస్తారాండి?

శ్రీ పి. వి. రాజు:—లేదు లేదు. అది కొన్ని రోజులనుంచే ఉందనుకోండి. The Department has promised, the Secretary has taken up with the Law Secretary and both are sitting at it and they promised to do it as early as humanly poss ble.

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధన్నపేట) :—అధ్యక్షా! ఒక విషయం ఈ Sec. 50 (B) గురించికూడా తెలంగాణా Regional Committee లో discussion చేయబడ్డది.

శ్రీ టి. లక్ష్మారెడ్డి :—ఈ 50 B సెక్షనుగురించి మంత్రిగారు ప్రవేశ పెడుతున్నటువంటి విధంగా ఈ రూపంలో కాకుండా అసలు 50 B లో కూడా రెండు దశలుగా, అంటే 21-2-1961 కి పూర్వం జరిగిన evaluation ఒక విధంగా, దాని తరువాత నేటివరకు జరిగిన evaluation ఒక విధంగా చూస్తూ అంటే, తరువాత జరిగిన వాటిని సీలింగ్ యాక్టుకు భిన్నంగా, కాకుండా దాని లోనున్నటువంటి విధంగా ఆ సీలింగు యాక్టుకు లోబడి అని Sec. 50 (b) ని సవరించడానికి ప్రతిపాదించాలని Regional Committee unanimous గా పోయిన సమావేశంలో తీర్మానం చేసినది. అయితే ఈ రూపంలో ఎట్లా వస్తున్నది ? . అసలు regional committee తీర్మానం ఏమైనది? అయితే 47 వ సెక్షను గురించి మంత్రిగారు 47 గురించి త్వరలో 50B ని గురించి regional committee తీర్మానం మాత్రం సమగ్రంగా unanimous గా ఈవిధంగా, ఈ రూపంలో వుండని నేను చెప్పాను.

శ్రీ పి. వి. రాజు :—దీనిని చర్చించిన తరువాత మళ్లీ చర్చించడం అనవసరం.

Mr. Deputy Speaker: He has protested that–

శ్రీ పి. వి. రాజు :—శ్రీ లక్ష్మారెడ్డిగారు ఈ Sec. 47 ను తీసేసే రోజు వరకూ కూడా దీనిని extend చేయాలని; It must be without, actually

violating the present ceiling Act. నిజమే. దీనికి ఎందుకు ఆలస్యం చేయాలి ? ఇదంతా దీనితోపాటు అదికూడా examine చేయబడుతున్నది. బహుశః దానికి కూడా అవకాశం వుంటుంది.

Mr. Deputy Speaker :—It is all right.

శ్రీ వి.బి. రాజు :—ఎందుకంటే ఆరకంగా provision ఎట్లా పెట్టాలనేది, ఈ లోపల ఎందుకు ఇబ్బంది కలగాలని మన సభ్యులు కోరడంవల్ల నేను వెంటనే దీనిని తీసుకువచ్చాను.

Mr. Deputy Speaker :—The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh (Telangana area) Tenancy and Agricultural Lands (Second Amendment) Bill, 1968"

The Motion was adopted.

THE ANDHRA PRADESH HOUSING BOARD (AMENDMENT) BILL, 1968.

Sri N. Chenchurama Naidu :—Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 1968."

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 1968".

The Motion was adopted.

THE ANDHRA PRADESH EXCISE BILL, 1968.

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్షా, మంత్రిగారు ఈ బిల్లును ప్రవేశ పెడుతూ ప్రస్తుతం తెలంగాణాలో యిది వెంటనే అమలుకు తెస్తామని తరువాత prohibition ను ఎత్తివేసిన తరువాత ఆంధ్రప్రదేశ్ లో అమలుపరుస్తామని అన్నారు. ఈ విధంగా ఈ చట్టంలోని pro.isions లో కూడా వున్నాయి. ముఖ్యంగా ఈ బిల్లులో productions, manufacture తరువాత profession, levy cf duties అనేవి చాలా ముఖ్యమైన విషయాలు దీనిలో వున్నాయి. అధ్యక్షా దీనిలోని 13 వ section లో "Not-withstanding any thing in sub-section (1) the Government may, by notification, direct that in such area as may be specified therein it shall not be necessary to take out a licence for the manufacture of liquor for BONAFIDE home consumption of the manufacturer అన్నారు. దీంట్లో bonafide home consumer ఎవరు ? Manufacturer కు definition ఏమిటో అందులో స్పష్టంగా ఏమీ లేదు. ముఖ్యంగా గ్రామాలలో నూటికి 95 మంది యిప్పుడు manufacturers గా తయారైనారు. వీళ్లకు లైసెన్సు అవసరం లేదని వాళ్లు ఒప్పుకొన్నప్పట్లో, కనీసం అందరూకూడా ఈ manufacturers క్రింద home consumption కు అవసరమని దానిని తయారుచేసుకొనేదానికి ప్రభుత్వమే యిస్తుందన్నట్లో ఈ

Excise Bill కు యిది ఎట్లా అనువర్తిస్తుందో నాకు అర్థం కావడంలేదు. పైగా యింకా క్లాజు 15 (1) ప్రకారంకూడా ముఖ్యంగా manufacturer అనే దానికి definition ఏమిటి అని కూడా ప్రత్యేకంగా దీనిలో ఏమి లేదు. కాబట్టి ఈ నాటు సారాకాచే వాళ్లందరూకూడా manufacturers క్రిందకు వస్తారు కాబట్టి దీనిలో ఏమాత్రంకూడా excise ప్రభుత్వానికి రాదు. వీరు కూడా దానిక్రింద లైసెన్సుతీసుకోవలసిన అవసరంలేదని నేననుకుంటున్నాను. తరువాత క్లాజు 15(2) లో "Provided that a person having a licence to draw toddy from an excise tree, may sell such toddy to a person licenced to buy toddy under this Act without obtaining a licence for such sale but subject to such restrictions and conditions as the Commissioner may, by general or special order, specify." అని ఉన్నది. దీని ప్రకారంగా గీసే వానికి permit యిచ్చిన తరువాత అమ్మే దానికి అతనికి licence లేకుండానే అమ్మగా యిప్పుడు లైసెన్సు వున్నటువంటి అతనికే వారు అమ్మాలని వుంది. ముఖ్యంగా ఈ కల్లు విషయంలో తాగేటటువంటి వాళ్లు ఎవరూ లేకపోతే కాని గీసేటప్పుడు కాని వానికి పరోక్షంగా అమ్ముకోనే అవసరం అవకాశం లేనపుడు tapper కు licence యిచ్చినప్పుడు యిటువంటి లైసెన్సు లన్నిటిని కూడా Co-operative Society లకు అమ్మేదానికి యివ్వాలని నేను మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. అధ్యక్షా! యిక molasses వున్నాయి ఇవి చాలామటుకు తక్కువగా వున్నాయని. వాటి production యిదివరకే పడిపోయినదన్ని, ఈ production లేక పోవడానికి కారణాలు, molasses చాలక పోవడాన్ని గురించి మంత్రిగారు అనేక సార్లు సమావేశాలలో చెప్పారు అయితే ఈ molasses ను పరిమితిగా మీరు control చేయబోతున్నారు? వీటిని అనేక విధములైనటువంటి ఫెర్టిలైజర్సు క్రింద వుపయోగించి సరఫరా చేస్తున్నారు. కనీసం యికనైనా ఈ molasses అన్ని factary లకు ఎక్కువగా వచ్చేటట్లు చేసి తప్పని సరిగా డిస్టిలరీస్ ఎక్కువచేస్తే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. Clause 23 లోని sub-clause 'e' లో "in case of the toddy, in the form of a tax on each variety of excise tree from which toddy is drawn having due regard to the period during which such tree is capable of yielding toddy". అని అన్నారు. అంటే దీనిలో రైతు, ఏ owner అయినా కూడా అతనికి యిష్టంవుంటే taluq కు యిస్తానంటాడు, లేకపోతే లేదంటాడు కాని ఒకసారి తన willingness ఇచ్చేస్తే కనీసం దీనిని 17 మాసాలవరకు మళ్లీ revoke చేసేటటువంటి అధికారం లేదని చెప్పడం చాలా పొరపాటు. ఆర్థిక పరిస్థితులను బట్టి అతను ఎప్పుడు కోరితే అప్పుడు యిస్తామనుకుంటే అప్పుడు యిచ్చే అధికారం అతనికి వుండాలి. కాని 17 మాసాల వరకు గీసే దానికి తన చెట్లకు యిచ్చేదానికి permission పొందడానికి అర్హత లేదని చెప్పడానికి ప్రభుత్వానికి ఎంత మాత్రం న్యాయమైనది కాదని ముఖ్యంగా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. 26 వ క్లాజు లో "Recovery of duty under Section 24 from person other than the licensee in certain cases". అని అన్నారు.

లైసెన్సు యిస్తారు. కాని అతనికి లైసెన్సు వుందా లేదా అని ఆ చెట్లు కలిగిన వ్యక్తి ఎట్లా తెలుస్తుంది? ఒక్కొక్క సమయంలో కనుక వాడు కట్టక పోతే చెట్లు కలిగిన అతని దగ్గర మేము వసూలు చేస్తామని ఈ చట్టంలో ఆదేశించారు. కాని ప్రభుత్వంలో వున్నటువంటి సిబ్బంది ఏమి చేస్తున్నారు? తయారు చేసే వాళ్ల దగ్గర వసూలు చేయాలి కాని ఎవరో ఒక absentee land lords ఎవరైతే వుంటారో వారి దగ్గర "మీ చెట్లను గీసినారు కాబట్టి నీవు దీనిని కట్టుకోవాలి అని అడగడం, ఏ మాత్రం సబబు కాదు. అటువంటి పర్యవేక్షణ ఈ విషయంలో ఏమైనా వుంటే ఆ actual labour ఎవరో వుంటే నిజంగా ఎవరైనా ఆ చెట్లు గీసుకుంటే వారి దగ్గర వసూలు చేయాలి కాని, absentee land lords వున్నటువంటి గ్రామాలలో వారి దగ్గర వసూలు చేస్తామనడం న్యాయం కాదని ప్రభుత్వ దృష్టికి మరల తీసుకువస్తున్నాను. Rent to which the owner or person in possession of excise trees is entitled" tax క్రింద తీసుకున్న డబ్బు లో 50 per cent ఆ owner కి యిచ్చి 50 per cent తీసుకుంటే రైతు నష్టపడుతాడు. Therefore 75% of the tax should be given to the owner.

అధ్యక్షా! ఇంకో విషయం. ఈ schedule లో arrack యిచ్చారు. ఈ arrack విషయంలో rupees 8 per litre of the strenght of petrol' proof spirit పైన maximum rate of duty అన్నారు. ఒక్క litre (1 1/2 bottle) పైన ఈ proof spirit పైన tax 8 రూపాయలన్నారు. అయితే ఇది మామూలుగా తయారు చేయడానికి ఎన్ని bottles నీళ్ళు పోస్తారు? ఎంత percentage of arrack వుంటుది? దీనికి rate fix చేసారా? లేకపోతే త్రాగడానికి, ఆ రైతుకు supply చేసే rate తక్కువగా వుంటేనే తప్ప, ఇప్పుడు ఈ దొంగతనంగా దాస్తున్న సారాయి తగ్గాలంటే, ప్రభుత్వం యిచ్చే rate అయినా కొంత తగ్గివుండాలి. మంత్రిగారు తెలవిస్తూ distelleries నుంచి కూడా supply of సారాయి దాదాపు 40 paise కంటె ఎక్కువ లేని contract basis మీద యితర firms కు supply చేస్తూన్నామని అన్నారు. అందువల్ల distilleries నుంచి private వారికి యిచ్చేది 40 పైసలు per gallon అయినప్పుడు. ఒక్క litre పైననే 8 రూపాయల tax వేస్తే దీని అమ్మకం rate ఎంత? అది త్రాగే వారికి సక్రమమైన rate కు దొరుకుతుందా? అందుచేత దీనిని ప్రధానంగా మంత్రిగారు గమనించాలని కోరుతున్నాను. అధ్యక్షా! మా చిత్తూరు జిల్లాలోను, ఆంధ్ర ప్రాంతములోను, యిప్పుడు relax అయినా, prohibition వున్నట్లు ప్రభుత్వం అనుకున్నా, ఆంధ్ర ప్రాంతంలో కూడా కల్లు దుకాణాలు పెట్టారు. వాటిని కూడా auction పెడుతున్నారు. మా చిత్తూరు జిల్లాలో టెంకాయ చెట్లు తప్ప వేరే చెట్లు లేవు వాటికి Rupees 25 Per tree అన్నారు. టెంకాయ చెట్ల నుంచి ఎంత కల్లు వస్తుంది, ఎంత ఉత్పత్తి వస్తుంది అనే దృష్టిలోకి తీసుకోలేదు. తెలంగాణాలో వున్న వారికి టెంకాయ చెట్టు గురించి తెలియదు. టెంకాయ చెట్టు, తాడిచెట్టు ఒకే రకంగా వుంటాయి. కాని తాడి చెట్టుకు ఎంత వస్తుంది? What is the quantity of the toddy that is tapped from a date tree? టెంకాయ చెట్టు నుంచి రోజుకు ఒక బుడ్డి కల్లు కంటె ఎక్కువ రాదు. టెంకాయ చెట్టు, తాడి చెట్టు ఒకే రకంగా కనిపిస్తుందని చెట్టుకు రూ. 25/ లు tax వేస్తే

ఆయొక్క అమ్మకం rate ఎంత వుంటుంది? Consumer కు అందుబాటులో వుంటుందా? ఈ విషయాన్ని గమనించి తప్పని సరిగా ఆ rate ను తగ్గించాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

అతి ముఖ్యమైన విషయం ఇంకోటి వుంది అధ్యక్షా! In the condition prescribed for Permits and Licences provisions should be made for providing accommodation to the Excise Officers by the Licencesee at the licenced premises on the payment of rent or other charges for such accommodation at or near the licenced premises and the payment of the costs, charges and expences.... అన్నారు. ఈ విషయంలో పూర్తిగా contractor పైననే, ఈ సిబ్బందికి కావలసిన సరఫరాలు, సౌకర్యాలకు అయ్యే ఖర్చు అంతా ఈ licence దారే భరించాలంటే. ప్రభుత్వం ఎందుకు యిది పెట్టిందో ఈ contract దారు చేతులో నలిగి పోవాలో అర్థం కావడంలేదు. ప్రభుత్వానికి అయ్యే ఖర్చులు ఆ contract దారే. licence దారే భరించాలంటే, ప్రభుత్వం దానికంటె మోసమైన పని ఇంకేమీ చేయదనుకుంటాను. వీటన్నింటి దృష్ట్యా, ఇన్ని కష్టాలతో కూడిన ఈ బిల్లును, అసలులో పెట్టడం కంటె, ఖచ్చితంగా prohibition scrap చేసి మామూలు పద్ధతిలోనే వుండే పద్ధతిని వుంచడం మంచిదని భావిస్తూ, ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డాక్టర్ టి. యస్. మూర్తి:—అధ్యక్షా! ఈ బిల్లు అర్ధనారీశ్వర బిల్లు సగం prohibition వుంది. సగం excise వుంది. ఇది మగ కాదు, ఆడా కాదు, ఏమిటి అన్నది సభ్యులకే వదిలి వేస్తున్నాను. దానిని గురించి నేను ఏమీ చెప్పదలచుకోలేదు. మొన్న, ఆ మధ్య, Chief Minister గారు మాట్లాడుతూ "Willing to wound but afraid to strike". అని అన్నారు. అట్లా వుంది యిది. Prohibition కావాలని లోపల కోరిక వుంది ఆదబ్బు తీసుకుని ఖర్చు పెట్టాలని లోపల బాగా వున్నది. కాని ఎవరో, ఎక్కడో, ఏమనుకుంటారో అనే భయానికి అక్కడ prohibition అన్నారు. ఆ prohibition ఏమైనా మంచిగా వుందా? దానికి కూడా అక్కడ distilleries పెట్టుకోడానికి permission యిస్తున్నారు. ఎవరైనా individual త్రాగడానికి permission యిస్తున్నారు. కొన్ని agency areas పూర్తిగా దానిని తీసివేశారు. ఇక, అక్కడ నుంచి కల్లు తయారు చేసి, దానిని తెలంగాణాలో అమ్ముకోవచ్చు అని permissionయిచ్చారు. ఎక్కడో నెల్లూరులో తయారు చేసిన కల్లు తెలంగాణాకు రావాలంటె ఎట్లా వస్తుంది అధ్యక్షా! అంటే అర్థం కల్లు తయారుచేసే మీరు వారికి యివ్వండి అని చెప్పినట్లేకదా! ఇంత insincere గా ఈ బిల్లు ఎందుకు పెట్టాలి యిట్లాగా? నుబ్బరంగా, ధైర్యంగా prohibition తీసుకు వస్తే తీసుకురండి మొత్తం State అంతా కూడా లేదంటూరా త్రాగడాన్ని State అంతా కూడా చేయండి. అంతే గాని సగం యిక్కడ, సగం అక్కడ, అందులో sincerityలేకుండా, చిన్న, చిన్న chances యిచ్చి, ఈ prohibition అనే దానిని ఒక మూలనుంచి చంపేస్తూ, ఒక మూల prohibition వున్నదని చెప్పుకునే పరిస్థితులన్నీ తయారు చేసుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ తెలంగాణా excise నుంచి దాదాపు

11, 12 కోట్ల రూపాయలు ఆదాయము వస్తున్నవి: పోనీ మీ అందరి దగ్గర నుంచి ఈ డబ్బును మేము సంపాదిస్తున్నాం, మీమీద ఖర్చు పెడతాం. అంటే, మా Projects అన్నీ అక్కడే పడి వుంటాయి. డబ్బు మాకు కాగితం మీద అప్పు వ్రాసి యిస్తారు. అక్కడ prohibition ఎందుకు పెట్టాలి, ఇక్కడ మా అందరి నెత్తి కొట్టి డబ్బు ఎందుకు వసూలు చేయాలి? తీసుకున్నవాళ్ళు అక్కడ ఎందుకు ఖర్చు పెట్టాలి? అక్కడా, యిక్కడా కూడా రెండు చోట్ల పెట్టి రెండు చోట్ల కూడా free గా ఖర్చు పెట్టవచ్చు కదా? అవసరమైతే betterment leavy యో, ఇంకోటో, రక రకాల taxes పెంచుతూ, వున్నవారి వద్ద తీసుకోనడానికి భయపడి. లేనివారి నెత్తి కొట్టి డబ్బు సంపాదించి, ఒక భాగంలో ఖర్చు పెడుతూ, ఇటువంటి అసమర్థనీయమైన బిల్లును ఎందుకొరకు ప్రవేశ పెట్టారో నాకు అర్థం కావడం లేదు. అందుచేత దీనిని ఉపసంహరించుకుని, circulation కు పంపిస్తే మంచిదని నేను భావిస్తున్నాను. పోనీ వున్నది కూడా అంత మంచిగా వున్నదా అంటే — కొండా వెంకటరంగారెడ్డి గారు మొట్ట మొదట అబ్కారి చట్టాన్ని గురించి చెప్పినప్పుడు "tree for the tapper", అని ఒక principle పెట్టారు. Land for the tiller అన్నట్లుగా ఆ విధంగా వారు ఆ principle ను పెట్టి గీసే వాడికే ఆ చెట్టు మీద సర్వాధికారాలు వుండే పరిస్థితిలో, వారి నుంచి ఎక్కువ డబ్బు పుచ్చుకోకుండే పరిస్థితిని వారు యేర్పాటు చేసారు. రాను రాను ఆ principle పూర్తిగా అధోగతి అయిపోయింది సరిగదా, మిగిలింది ఏమంటే రోజు రోజుకు మనకు డబ్బు అవసరం అయినప్పుడల్లా tree tax పెంచుతూ పోతున్నారు. ఇప్పుడు ఆ tree tax ఎంత వరకు పెరిగిందంటే, మామూలుగా బ్రాండీషాపులోకి వెళ్ళి త్రాగడం చౌకగాని, కల్లు త్రాగడం చాలా ఖరీదైన పరిస్థితిని బీదవానికి తీసుకు వచ్చారు. త్రాగవచ్చు అన్నప్పుడు వారికైనా చౌకగా యిక్కడైనా దొరుకుతుందా అంటే, లేదు అదైనా పెద్ద పెద్ద డబ్బు ఉన్నవారికే concession తప్ప బీదవాడికి లేదు. పోనీ అమ్మే కల్లు అయినా మంచిది అమ్ముతున్నారా అంటే, ఎప్పుడైతే ఈ tree tax అధికంగా పెంచారో వాళ్ళు అసలు tree ని tap చేయడం మానివేశారు చాలామంది. ఏదో 15, 16 చెట్లు అక్కడక్కడ తీసుకుని tap చేస్తారు. ఒక కుండలో పోస్తారు, దానినిండా మూడు బానల నీళ్ళు పోస్తారు, క్లోరల్ హైడ్రోస్ కలుపుతారు, ఇంత sachrine కలుపుతారు, ఒకరోజు వుంచి ఆ తరువాత అమ్ముతారు. అది కల్లు కాదు అసలు. ఒక నిషా పదార్థంగా తయారైంది. దీనిని పట్టుకునేవారు లేరు. అబ్కారీశాఖ ఉద్యోగులు వున్నారంటే, వారిగురించి ఎంత తక్కువగా చెబితే అంత మంచిది. వారు ఎన్ని case లు పట్టుకున్నారు? Prohibition వారు ఎక్కడో రోడ్డుమీద త్రాగిన బీదవాడిని పట్టుకుంటారు, లేదా చిన్న చెట్లక్రింద దుకాణం పెట్టుకున్నవారిని పట్టుకుంటారు. అంతేగాని పెద్ద. పెద్ద contractors ను పట్టుకోలేదు. పట్టుకునే దమ్ములేదు. పట్టుకునే ఉద్దేశంకూడా లేదు. ఈ విధంగా adulterated కల్లు అమ్ముతూ బీదవారికి చాలా అన్యాయం చేస్తున్నారు. చౌకగా అమ్మరు. అమ్మేది చాలా adulterated కల్లు

అమ్ముతూ వారికి పూర్తిగా అన్యాయం చేస్తున్నారు. కీర్తి శేషులు గౌతు వెంకట్రావుగారు toddy Tappers కు Co-operative Societies అనే principle పెట్టి వారున్నంతకాలం నెమ్మది, నెమ్మదిగా దానిని extend చేస్తూ పోయారు. అయితే రాను రాను ఏమైందంటే ఆ principle నుంచి వెనక్కు వెళ్ళినట్లయితే Co-operative Societies కు వ్యతిరేకం కాని అనుకుంటూ లేమో నని మేము చెప్పేటటువంటి welfare state కు వ్యతిరేకమౌంటారేమోననే ఉద్దేశంలో దానిని నాయకత్వం అట్లావుంచి, రోజూ దానిని, ఒకటో, రెండో పెంచే పరిస్థితి తీసుకువచ్చి ఆ principle ను extend చేయడం మానివేశారు. ఇంత వరకు పెద్ద, పెద్ద ఊళ్ళలో Hyderabad, వరంగల్ లాంటి చోట్ల పెద్ద, పెద్ద groups వున్నటువంటి ఊళ్ళలో Co-operative Societies లేవు. పల్లెటూళ్ళలో ఎక్కడో, అక్కడక్కడ పెట్టారు. మా వరంగల్ group వున్నది. దానిని విడగొట్టమని ఎన్నోరోజులనుంచి, represent చేస్తున్నాం. 32 గ్రామాలు, 42 గ్రామాలు వున్నాయి. వాటిని విడగొట్టి ఏ ఊరికి ఆ ఊరికి Co-operative Societies పెట్టండి అని ఎంత మొత్తుకున్నా, ఆ group, group లాగే వుంది. ఆ group, group లా వుండకపోతే excise Officers కు లాభాలు లేవు. పెద్ద group వుంటేనే వారికి పెద్దగా జేబులు నిండుతాయి. అందుచేత ఏదో ఒక కుంటిసాకు చెబుతూ ఆ groups ను విడగొట్టనివ్వరు. విడగొట్ట నివ్వకుండా, ఆ పల్లెటూళ్ళకు ఇవ్వకుండా కాపాడు కుంటూ వుంటారు. ఎంతవరకు అయితే పెద్దపెద్ద గ్రూపులను విడగొట్టి గ్రామగ్రామాలలో కోఆపరేటివ్ సొసైటీలకు ఇవ్వరో అంత వరకు దీన్లో జరిగే అన్యాయాలు జరుగుతూనే వుంటాయి. పోతే ఉద్యోగుల అధికారాలు ఇప్పుడుంన్న శాస్త్రీయ పద్ధతి వున్న అధికారాలు చాలక ఇంకా పొడిగించినట్లున్నారు. మా వూళ్ళో ఒక foreign liquor దుకాణంవుంది. అందులో మీరు గ్రామంలోకి వెళ్ళిన యువకుల complaint ఏమిటంటే ఆ seal తీసి చాటుగా ఉంచటం తిరిగి మళ్ళీ సీలు బిగించేస్తున్నారని 3/4 వంతు illicit liquor అందులో వుంటుంది. ఎక్సైజ్ ఆఫీసర్లు అటువంటి కేసులు పట్టుకోరు. అసలు వాళ్ళకు పట్టుకోవాలని interest లేదు. వాళ్ళు లక్షలు, కోట్లు సంపాదించి పెద్ద పెద్ద బంగళాలు కట్టుకొని కొడుకు లను విదేశాలకు పంపించి పెద్ద పెద్ద చదువులు చదివించుకుంటున్నప్పుడు హఠాత్తుగా వాళ్ళకున్న source తీసేస్తే పాపం వాళ్ళు ఎట్లా బ్రతకాలి. అందుచేత వాళ్ళు అటువంటి కేసులు పట్టుకోరు పోనీ, ఏదైనా flying squads ను పంపిస్తారా అంటే, అదీ లేదు. flying squad లో కూడా ఎటువంటి వారుంటారో చెప్పలేమనుకోండి! ఏదో కొంతలో కొంత check ఉంటే బాగుండేది కాని foreign liquor shop కు వెళ్ళి వాళ్ళు correct liquor దొరుకుతుంది అన్న వాళ్ళు లేరు. అంతా illicit liquor ఆ illicit liquor కూడా అదే foreign shop లో ఇంటి వెనకాల తయారు చేస్తారు. వేరే ఎక్కడి నుంచో తీసుకరావలసిన అవసరం కూడా లేదు. వాళ్ళే అక్కడ manufacture చేస్తారు; bottles లో పోస్తారు. సీళ్ళు వేస్తారు. అమ్మేస్తారు. ఒక్కొక్క సీసా 7 లేక 8 రూపాయలకు అమ్ముతారు. ఆ వచ్చిన అధికలాభాలు వాళ్లోకొంత వీళ్ళో

కొంత పంచుకుంటున్నారు. ఇది ఎంత తొందరగా prevent చేస్తే అంత health కు మంచిదని మనవి చేస్తున్నాను. పోతే congested areas లో దుకాణాలు పెట్టకూడదు అని అబ్కారి Act లో వుంది. అయినప్పటికి ఇప్పుడున్న దుకాణాలన్నీ congested areas లోనే వున్నాయి. అబ్కారి ఆఫీసర్లు మామూళ్ళు తీసుకొని వూరుకుంటారు. ఏ విధమైన action తీసుకోరు. దీనివల్ల ఆ చుట్టు ప్రక్కల ఇండ్లవాళ్ళకు ఇదొక పెద్ద problem అయిపోయింది. నా dispensary ముందే ఒక పెద్ద shop వుంది. సాయంత్రం అయ్యే సరికి అక్కడ పెద్ద గందరగోళం. అది నాకో పెద్ద problem అయిపోయింది. దీని కోసం అక్కడ అల్లర్లు ఎక్కువ జరిగితే 144 వ సెక్షను పెట్టి ఆ దుకాణం ఓనర్ను పూర్తిగా నాశనం చేసి 15 రోజులపాటు దుకాణం తీయవద్దు అన్నారు. Compensation ఇవ్వలేదు. పైగా అతని మీద కేసు పెట్టారు. అసలు మొదటే ఆ దుకాణం అక్కడ పెట్టనివ్వకుండా వూరిచివర పెట్టిస్తే ఈ పంచాయతీలే వుండవు కదా ! ఒక Law pass చేసిన తర్వాత దానిని strict గా అమలు చేస్తే బాగుండేది. ఈ అబ్కారీ మంత్రిగారు వెళ్ళి inspection ఎందుకు చేయరు ? వారు వెళ్ళి చూడకుండా మా ఆఫీసర్లు ఇట్లా వ్రాశారు అంటే నేను చెప్పేదంతా కూడా దండగేనా ? అంచేత ఈ విషయంలో కొంత శ్రద్ధ తీసుకొని వూరిమధ్యలో వున్న దుకాణాలను వూరి చివరిలో పెట్టిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఏ విధంగా చూసినా ఈ బిల్లులో అనేకమైన లోపాలు వున్నాయి దీన్ని circulation కు పంపించి తిరిగి తీసుకవస్తే బాగుంటుందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. నిరంజనరావు :— అధ్యక్షా ! ఇప్పుడు ఈ చట్టం ఎందుకు తెస్తున్నారో aims and objects లో చెప్పారు. ఇప్పుడు తెలంగాణా ప్రాంతానికీ మిగిలిన ఆంధ్రరాష్ట్రానికీ రెండు చట్టాలు వున్నాయి. ఈ రెండు చట్టాలను సమన్వయం చేసి ఒక చట్టం తేవాలనే ఉద్దేశ్యంతో ఈ చట్టాన్ని తీసుకవస్తున్నట్లు వారు చెప్పారు. ఐతే Objects and Reasons లో In other words, it extends to the Telangana Area immediately after it is brought into force, while it extends to the Andhra Area only as and when the Prohibition is lifted in that area, అని చెప్పారు కాబట్టి దీన్నిబట్టి మద్యపాన నిషేధాన్ని రద్దుచేస్తాం అనే అభిప్రాయాన్ని గూడా ఇక్కడ పరోక్షంగా మంత్రిగారు సెలవిచ్చారు. ఇప్పుడే మూర్తిగారు దీన్ని అర్ధ నారీశ్వరిలావుంది అన్నారు. దీన్ని సరిగా చిత్రించాలంటే ఈమధ్య పానశాఖ నిర్వహిస్తున్నటువంటి ప్రతి మంత్రి కూడా ఒక బృహన్నలపాత్ర ధరిస్తున్నారనీ మనవిచేస్తున్నాను. ఐతే మహాభారతంలో బృహన్నల ఒక సంవత్సరంపాటు ఆ పాత్రను ధరిస్తే ఈశాఖను నిర్వహించే మంత్రులు అయిదేళ్లో, పదేళ్లో నిర్వహిస్తున్నారని నా అభిప్రాయం. అది ఇప్పుడు మన సత్యనారాయణగారు నిర్వహించడమనేది చాలా విచారకరం. గుంటూరు, కృష్ణా జిల్లాలలో ఈశాఖ ఏవిధంగా పనిచేస్తున్నదో చూస్తే — విజయవాడ నుంచి బందరు పోతూంటే, విజయవాడ నుంచి హైద్రాబాదు వచ్చేటప్పుడు కల్లులారీలు ఏవిధంగా కనిపిస్తాయో ఆవిధంగా అక్కడకూడా కనిపిస్తాయి. అటువంటి పరిస్థితుల్లో, రెండు చట్టాలు సమన్వయంచేసి ఒకే చట్టం తీసుకరావాలనుకున్నప్పుడు మద్యపాన నిషేధాన్ని ఇవాళో రేపో రద్దుచేస్తామని వారు చెబుతున్నారు గనుక

కొంతకాలం ఆగి అప్పుడు సమగ్రంగా ఒక చట్టాన్ని తీసుకువస్తే బాగుండేది. అట్లా చేయకుండా తొందరపడి దీన్ని తీసుకరావడం మంచిది కాదని మనవిచేస్తూ దీన్ని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. పోతే మంత్రిగారు financial memorandum లో ఏమి చెప్పారంటే ఈ సిబ్బందికి ఎంతఖర్చు అవుతోందో వెంటనే చెప్పజాలము అని చెప్పారు. మరి ఈ చట్టాన్ని ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితులలో ఒక చట్టంగా చేస్తే ఎంత డబ్బు ఖర్చు అవుతుందనే విషయం తెలియకుండా చెరువులో గేదెను పెట్టి బేరమాడినట్లుగా ఇప్పుడు మీరు ఈ చట్టాన్ని పాసు చేయండి, ఎంతఖర్చు అవుతుందో తర్వాత చెప్తాము అనే పద్ధతి మంచి పద్ధతి కాదు, ఎంత ఖర్చు అవుతుందో చెప్పే పరిస్థితులలో దీన్ని తీసుకువచ్చినట్లయితే మేము సరైన సూచనలు చేయడానికి వీలవుతుంది. పోతే మూర్తిగారు చెప్పినట్లు అధికారులకు ఎక్కువ అధికారాలు దత్తం చేస్తున్నారు. లైసెన్సు తీసుకున్నవారు ఏకారణాలచేత నైనా shop పెట్టుకోలేకపోతే వారి దగ్గర కూడా excise duty collect చేయాలని నిబంధనలో వుంది. దీనివల్ల ప్రభుత్వం విపరీతమైన hardships కలగజేస్తుంది. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం లేకపోగా వ్యాపారస్థులకుకూడా ఎటువంటి ప్రోత్సాహం లేకుండా పోయింది. కాబట్టి ఈ అధికారులకు ఇచ్చిన అధికారాలను సవరణ చేయాలని కోరుతున్నాను. ఇటువంటి బిల్లును తీసుకు వచ్చేటప్పుడు public opinion కు ఎందుకు పంపించరు? ఒక పర్యాయము Parliament లో అనుకుంటాను ఒక సభ్యుడు చెప్పినారు — ఎవరో poison తీసుకొని చనిపోవాలని ప్రయత్నంచేస్తే ఆ poison కూడా adulterate అయిపోయి అతను చావకుండాపోయే పరిస్థితి ఏర్పడింది అని చెప్పినారు. Foreign liquor లో గానీ, country liqnor లో గానీ adulteration ఎంత ఎక్కువగా జరుగుతున్నదో తెలియనిదికాదు. కనుక adulteration లేకుండా సరైన సరుకు ప్రజలకు supply చేయాలనే ఉద్దేశ్యం మీకువుంటే మద్యపాన నిషేధం వున్నచోట, లేనిచోటకూడా వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సరైన ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేయకుండా ఈ బిల్లును తీసుకవస్తున్నారు. ఇప్పటికైనా మించిపోయిందిలేదు. కనుక తొందరపడి ఇప్పుడే ఈ బిల్లును pass చేయాలనే మొండి పట్టుదల చూపకుండా దీన్ని public opinion కు పంపించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అటువంటి సద్బుద్ధి మీకు కలుగచేయాలని వెంకటేశ్వరస్వామిని కోరుకుంటున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :— వెంకటేశ్వరస్వామిని కాదండి! సత్యనారాయణమూర్తిని కోరండి!

శ్రీ బి. నిరంజనరావు :— సి. వి. కె. రావుగారు చెప్పినట్లు అన్నవరం సత్యనారాయణమూర్తిగారే సాక్షాత్తు ఇక్కడ వున్నారు. వారిని ఈ సవరణలు చేస్తూ వేరే బిల్లును తీసుకరావాలని కోరుతున్నాను.

శ్రీ వి. నారాయణమూర్తి (పెద్దాపురం) :— అధ్యక్షా, ఈ బిల్లు తెలంగాణా ప్రాంతంలో ఆదాయాన్ని పెంచడానికి ఉద్దేశించినట్లుగా చెప్పబడుతోంది.

శిక్షలు, అధికారాలు పెంచడానికికూడా దీనిలో చెప్పబడింది. కాని ఆంధ్ర ప్రాంతంలోను, తెలంగాణా ప్రాంతంలోనూ 2 చట్టాలను ఏకీకరణ చేసేటప్పుడు ఆంధ్రలోవున్న మద్యపాన నిషేధాన్నికూడా తొలగిస్తే బాగుండేది. ఆ విధంగా చేయకుండా రేట్లు పెంచుతున్నారు. కల్లుగీసుకొనే చెట్లమీద లోగడే ఆంధ్ర ప్రాంతంలో రేట్లు పెంచబడినవి. ఆంధ్ర ప్రాంతంలో ఆ రేట్లు ఎక్కువగా వున్నాయి గనుక తెలంగాణా ప్రాంతంలోగూడా కొత్తగా ఇప్పుడు రేట్లు పెంచుతున్నారు. ఇది ఒక చోట ఏమో రేట్లు పెంచడం, అక్కడ ఎక్కువ ఉన్నదని ఇక్కడ పెంచడం, ఇక్కడ ఎక్కువ ఉన్నదని అక్కడ పెంచడం ఇటువంటి పరిస్థితి వస్తున్నది. మేము ఒక maximum fix చేశాము ఒక limt పెట్టామని అన్నాము కాని అది విధించము అని చెప్పుతున్నారు. కాని వాస్తవంగా maximum విధించబడుతుంది. తరువాత ఈ కల్లు గీసేటటువంటి చెట్ల మీద రేట్లు పెంచడం అంటె చాలా అన్యాయము. ఒక ప్రక్క మీరు మద్యనిషేధం పేదవారి ఉపయోగం కోసం అని చెప్పుతున్నారు. ఇప్పుడు కల్లు అనేటటువంటి దాంట్లో ఆహార విలువ ఉన్నది, పేదవారు వాడేటటువంటిది న్యాయంగా పన్ను లేకుండా ఉచితంగా ఇవ్వవలసినటువంటిది. అలాంటిది ఇప్పుడు పేదవారి మీదనే పన్ను పెంచేటటువంటి పరిస్థితి కాదు. తరువాత ఈ పన్నులు పెంచడంగాని లేకపోతే మరి అధికారాలు పెంచడం గాని శిక్షలు పెంచడం గాని దీనివల్ల అవినీతి, లంచాలు పెరుగుతాయేగాని దీనివల్ల ఏమీ ఉపయోగం లేదనే విషయం మనకు గత అనుభవము తెలియజేస్తున్నది. ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితి ఏమిటంటె, ప్రతి చోట ఆంధ్ర ప్రాంతములో తప్పుడు కేసులు పెడుతున్నారు. నెల వారి, వాళ్ళ contract ప్రకారం కేసులు ఇవ్వాలి. ప్రతి నెలా కూడా సారాయి అమ్ముకొనే చోట కొట్ల దగ్గర మామూళ్ళు వసూలు చేస్తున్నారు. అది మామూలుగా బయట దుకాణం పెట్టుకొని, table మీద గ్లాసులు అవిపెట్టుకొని అమ్ముకొంటె ఒక రేటు, లోపల పెట్టుకొన్నట్లయితే మరొక రేటు ఈ విధంగా వసూలు చేస్తున్నటువంటి విషయం అందరికి తెలిసినటువంటిదే. అంతేకాక, ఈ వేళ ఇంకొక మామూలు ఈ కల్లును కూడా food adultration act క్రింద sample తీసేటటువంటి పరిస్థితి కూడా కల్పించారు. మొన్ననే, యెలమంచిలిలో దొడ్డి రామచంద్రయ్య అనే ఆయన దగ్గర కల్లు sample తీసినారు. అంటె ఇప్పుడు ఇది వరకు ఈ Prohibition Department ఒక దానికే మామూలు చెల్లించుకొనే పరిస్థితి ఉంటె, ఈ వేళ Health Inspectors, Sanitary Inspeetors కు కూడా మామూళ్లు చెల్లించుకొనే పరిస్థితి వచ్చిందన్నమాట. తరువాత ఈ కాపు సారా, దీంట్లో రంగుకలిపి బ్రాందీ క్రింద, విస్కీ క్రింద సీసాల మీద labels తీసి అమ్ముతున్నారు అనేటటువంటి విషయం అందరికి తెలిసినటువంటిదే. తరువాత ఆ తయారు చేసినటువంటిది కూడా అశాస్త్రీయంగా తయారుచేయడంవలన అవి త్రాగేటటువంటి వారు అనారోగ్యానికి గురికావడం కొంత మంది చనిపోవడం జరుగుతున్నది. తరువాత, spirit త్రాగి, ఈ కాపు సారా త్రాగడం వలన అనేక మంది చనిపోయినట్లుగా అనేక చోట్ల వింటున్నాము, ప్రభుత్వానికి వార్తలు

కూడా వస్తున్నాయి. ఇటువంటి పరిస్థితిలో, ఈ వేళ అధికారాలు శిక్షలు పెంచడం వలన ఉపయోగం ఏమిటి అని అనుకుంటున్నాను, ఇన్ని సంవత్సరాల నుంచి అధికారాలు లేక గాని, లేక చాలీ చాలని శిక్షలు లేక గాని ఈ నేరాలు పెరగలేదు. కనుక ఈ వేళ ఈ అధికారాలు, శిక్షలు పెంచినప్పటికీ కూడా ఉపయోగం ఏమీ లేదని అంటున్నాను. ఎందుకంటే 1965 లో మరి తుంపాలా factory నుంచి ఒక rectified spirit lorry గుంటూరులో బయలుదేరి హైదరాబాదుకు వస్తుంటే ఆ lorry ని పట్టుకొన్నారు. పట్టుకొనిన తరువాత, అది ఈ శాసన సభలో కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకురాబడింది. కాని, ఇప్పుడు పర్యవసానం ఏమిటంటె, ఆ distillery officer మీద, Excise Inspector మీద ఏదో punishment ఇవ్వబోతున్నారట. అసలు వాస్తవం ఏమిటి, అసలు ఆ factory నుంచి బయలుదేరడానికి కారకులు ఎవరు? factory యజమానులా? లేకపోతే ఈ Excise ఉద్యోగులా! కాని, అమ్మినవాళ్ళుగాని, కొన్నవాళ్ళుగాని శిక్షకు గురికాలేదంటే ప్రభుత్వము అధికారాలు ఏ విధంగా వినియోగిస్తుంది అనే విషయం మనకు అర్థం అవుతుంది. మరి factory management ను వదలివేసి, కొన్నటువంటివాళ్లను వదలివేసి కేవలం ఉద్యోగుల మీదనే చర్య తీసుకొంటున్నారంటే, వారి మీదనే శిక్ష విధించడం అంటె ఇది చాలా అక్రమం అయినటువంటిది. దీని వెనుక కూడా మరి ఒక విషయం ఉన్నది, ఒకవేళ ఈ Excise Inspector ను గాని, Distillery Officer ను గాని dismiss చేసినప్పటికీ ఫరవాలేదు. ఎందుకంటె దానివెనుకాల ఉండేటటువంటి వ్యక్తులయొక్క పరిస్థితి ఆలోచించినట్లయితే, వాళ్ళకు ఉద్యోగాలు పోయినప్పటికీ ఫరవాలేదు అని వాళ్ళయొక్క బలోపేతం మీదనే ఈ వ్యాపారం అంతా సాగుతున్నది. కనుక ప్రభుత్వ అధికారాలు ఈ విధంగా దుర్వినియోగం అవుతున్నాయి అనేది చూచినప్పుడు, ఈ వేళ అధికారాలు పెంచినంత మాత్రం చేత, శిక్షలు పెంచినంతమాత్రంచేత ఉపయోగం ఏమిటి అనే విషయం కూడా ఆలోచించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దానివల్ల ఉపయోగం ఏమీ లేదు. రెండవది, ఈ రోజు ప్రభుత్వానికి రావలసినటువంటి ఆదాయం అంతా కూడా private వ్యక్తుల చేతుల్లోకి పోతున్నది. ఈ విధంగా ప్రభుత్వం ఏమో నష్టపడుతున్నది. Private వ్యక్తులేమో లాభము పొందుతున్నారు. మరొక ప్రక్క అవినీతి పెరిగిపోతున్నది, లంచాలు పెరుగుతున్నాయి, ప్రజలఆరోగ్యము చెడిపోతున్నది. మరొక ప్రక్క చట్టధిక్కరణ అనేటటువంటిది పెరిగిపోతుంది. ఇదంతా ప్రభుత్వానికి తెలిసికూడా ఈలాగు నిర్లక్ష్యం చేస్తున్నదంటె దీనికంతకూ కూడా ప్రభుత్వము బాధ్యత వహించవలసిన అవసరం ఉన్నది. ఈ వేళ మన ప్రక్కన ఉన్న మైసూరు రాష్ట్రంలో ఈ వేళ కాంగ్రెసు అధ్యక్షులుగా ఉన్నటువంటి నిజలింగప్ప ముఖ్యమంత్రిగా ఉండగా మద్యనిషేధాన్ని తొలగించారు. ఆలాగే మరికొన్ని రాష్ట్రాలలోకూడా తొలగిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో ఇంకనూ ఆంధ్రప్రదేశ్ లో, తెలంగాణాలో మద్యనిషేధం లేకపోయినప్పటికీ, ఆంధ్ర ప్రాంతములో ఇంకా కొనసాగిస్తామని అనేటట్లయితే, ఇది అర్థం లేనటువంటివిషయం అనేది ప్రభుత్వము ఆలోచించవలసియున్నదని నేను కోరుతున్నాను. మరొక ప్రక్క ఏమో కొత్త distilleries కడుతూనే ఉన్నారు. కొత్త

distilleries కు permission కూడా ఇవ్వబోతున్నారు. ఉన్నటువంటి distilleries కు deposit శక్తిని పెంచడానికి కూడా permissions ఇస్తున్నారు. ఇదంతా చేసినప్పుడు అర్థం లేనటువంటి ఈ నిషేధాన్ని తొలగించడంకంటె మరొకమార్గం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వము ఈ విషయాన్ని పునరాలోచన చేయవలసిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను. అదేవిధంగా molasses controls ఈ బిల్లులో తీసుకున్నారు. ఈ molasses మీద control అంటె, Sugar Factory లో ఉండేటటువంటి molasses టన్ను ఆరు రూపాయలు చిల్లర అమ్ముతున్నారు ఈవేళ, రు. 6-75 కు అమ్ముతున్నారు. కాని ఈవేళ బయట ఒక పీపా ఖరీదు చూచినట్లయితే ఒక Sugar బస్తాకు సమానంగా ఉన్నది. ఇంకొకప్రక్క ఈవేళ ఆంధ్రదేశంలో చాలా ఖండసారి Sugar factories లో ఉండేటటువంటి molasses మీద ఈరోజు వరకు control లేదు. Control లేనిదానివలన ఒక ఖండసారి factory లో తయారయ్యే టటువంటి ఒక పంచదార బస్తా ఎంతో ఈ వేళ ఒక molasses పీపా కూడా అంతే ఖరీదుకు అమ్మబడుతున్నది.

(శ్రీ) వి. సత్యనారాయణరావు :—ఖండసారిమీద control ఉన్నదండి, లేకపోలేదు.

(శ్రీ) వి. నారాయణమూర్తి :—సరే, అందువల్ల, ఈ పరిస్థితి ఏమి తెలియజేస్తుందంటె, ఈవేళ బయట ఏ ధరకు అమ్ముతున్నదో, private వ్యక్తి లాభము పొందేదానికి కాకుండా ఈ వేళ fon రు. 6-75 లకు మాత్రం ఈ వేళ control విధించి బయట మరి 200, 250 రూపాయలువరకు molasses అమ్ముతూ ఉంటె ప్రభుత్వము దీనిని చూస్తూ ఊరుకోవలసిన పనిలేదు. దీనిమీద పెంచండి. ఆదాయము ఎక్కువ వస్తుంది, దీనిమీద tax ఎక్కువ వేయండి. ఈ molasses అంతా ఎక్కడ పోతుందో ప్రభుత్వానికి తెలుసు. తెలియని విషయం కాదు. కేవలం ఇదంతా సారాకు పోతుందని తెలుసును. అందువల్ల దీనికి demand పెరిగిపోయింది ఈవేళ. అందువల్ల మీరు molasses మీద ఈ tax ను అధికంగా పెంచడం వలన ప్రభుత్వానికి మరింత ఆదాయం రావడానికి అవకాశం ఉన్నది. కాబట్టి ఈ విషయాలన్నింటిని కూడా ప్రభుత్వము ఆలోచన చేసి ఈ బిల్లును సమగ్రమైనటువంటి బిల్లుగా తీసుకువచ్చి, ఆంధ్ర ప్రాంతములో ఉన్నటువంటి మధ్యనిషేధాన్నికూడా తొలగించవలసిందని నేను మనవిచేస్తున్నాను.

(శ్రీ) సి. జంగారెడ్డి :—అధ్యక్షా, డబ్బు అవసరంఉన్నదికాబట్టి తమయిష్టం వచ్చినట్లు బిల్లుతేవడం యీ ప్రభుత్వానికి అలవాటయిపోయింది. ఈమధ్య ఒక G. O. issue చేయడంవల్ల హైకోర్టులో దాదాపు రెండుమూడువందల ముస్తాజర్ల రిట్ పెటీషన్ను పెట్టడంవల్ల stay వచ్చింది. దానిని పురస్కరించుకొని యీబిల్లు తెచ్చారాఅని అనిపిస్తోంది. మధ్యనిషేధం ఆంధ్రప్రాంతంలో కూడ తీసివేయాలని కాంగ్రెసుపక్షంలోని శాసనసభ్యులకుకూడా ప్రతిపాదించినా మొరార్జిగారు చెప్పారని మానుకొన్నారని తెలిసింది. కాని ప్రొహిబిషన్ ఆంధ్రప్రాంతంలోకూడ ఎత్తివేయబోతున్నామని వారిఉపన్యాసంలో వినిపిస్తోంది. ఆప్రకారం 6 మాసాల్లోనో, ఒకసంవత్సరంలోనో బిల్లుతెచ్చేముందు ఈబిల్లు

తెచ్చే అవసరంలేకుండె. ఆంధ్రప్రాంతంలో [illegible] వ్యుడు సమగ్రమైన intigrated bill తెస్తె బాగుండేది. కాని, [illegible] ఆంధ్రప్రాంతంలో మద్యపాననిషేధం తీసేసిన తరువాత [illegible] ఈ [illegible] [illegible] చ్చారు. వారికి డబ్బుఅవసరం ఉందికాబట్టి ఒక [illegible] తేవాలి. [illegible] తేవాలి అనే అభిప్రాయంతో తెస్తున్నారు. [illegible] అసెంబ్లి [illegible] సెషన్‌లోనూ taxation bills యింతకంటె [illegible] పెట్టలేదు—తెలంగాణాప్రాంతంలో మాత్రం కొండా వెంకటరంగారెడ్డిగారు [illegible] తాళ్ళపన్ను పెంచేటప్పుడు త్రాగేవాడే పెట్టుకుంటాడు తాళ్ళపన్ను అన్నారు. వారి అడుగుజాడల్లో ఈమంత్రిగారు నడుస్తున్నట్లున్నారు. ఇప్పుడు ఈ tree levy పెంచడం శోచనీయం. రు. 1-50 లు యిస్తున్నారు చెట్టుకు – [illegible] వచ్చే పరిస్థితిలో వారిలో గీత పారిశ్రామికులకు పట్టేదార్లకు పడకపోయిన పరిస్థితిలో మహాఫూజ్ పెట్టి రు. 1-50 లు లెక్కకట్టి అనే పరిస్థితి తెస్తున్నారు. [illegible] తాలూకా రాంపురం గ్రామంలో అక్కడ పెట్టందార్లు [illegible] గీతపారిశ్రామికులకు చెట్లు యివ్వనందుకు అబ్కారీ [illegible] [illegible] మహాఫూజ్ ప్రకటించారు. మహాఫూజ్ పెట్టినప్పుడు [illegible] ఊరిలో ఉన్న రైతులందరికి-మీకువచ్చేది రు. 1-50 లు, [illegible] [illegible] వంద, లాభం పొందుతున్నారు కాబట్టి రైతులందరూ ఒకటికావాలి, మహాఫూజ్ పెట్టాలని అనుకున్నారు. రాంపురం గ్రామంలో గీత పారిశ్రామికులు ఉద్రేకంలోవచ్చి నాలుగయిదు ఎకరాలలో నరికేశారు. గీతపారిశ్రామికుల పట్టేదార్లకు వచ్చినతగాదాలవల్ల యిది జరుగుతోంది. ప్రభుత్వము యిది గ్రహించాలి. తాటిచెట్టుకు రు. 15 లు ఈతచెట్టుకు రు. 10 లు వసూలుచేయ బోతున్నారు. అబ్కారీ లెక్కకు మించి 10 యింతలు పారిశ్రామికులు దొంగతనంగా గీసుకొంటూ మామూళ్లు ద్వారా Excise Office కు డబ్బు ఇచ్చుకొంటున్నారు. క్రిందనుంచి మీదివరకు సక్రటేరియట్ లెవెల్ వరకు వాటాలు ఉంటున్నవి. ఒక్కొక్క గ్రామంలో 400 చెట్లు వీరి లెక్క ప్రకారం ఉంటే యింకొక 400 చెట్లు దొంగతనంగా గీసుకొంటున్నారు. ఈ 400 tree taxation ఎక్కడికి పోతోంది? ఇది అబ్కారీ అధికారుల చేతుల్లోకి పోతోంది. కనుక tree taxation పెంచడం వల్ల ఉపయోగం లేదు. పర్కాల్ తాలూకాలో ఏ ఊరిలో చూసినా 300, 400 కంటె తక్కువలేదు. Complaint చేస్తే information యిస్తారు. తెల్లవారేసరికి నోట్లు క్రింద పడిపోతాయి. అబ్కారీ కరప్షన్ పెరిగిపోయింది. రావలసిన ఆదాయం పూర్తిగా ప్రభుత్వానికి రావడం లేదు. మధ్యన మధ్యన అబ్కారీ సిబ్బంది, పోలీసులు తింటున్నారు. ఈ పరిస్థితులలో taxation పెంచుతున్నారు. సారా లీటర్ రూ. 8 లు చేస్తున్నారు. దొంగసారా కాపుసారా తయారవుతోంది. కట్టుదిట్టం చేసి అది అమ్మకుండ చేస్తే బాగుండేది. బ్రాంది షాపు విషయంలో జిల్లా హెడ్ క్వార్టర్సులో పెట్టుతున్నారు. ఇంకా కూడ దొంగతనంగా ప్రతి తాలూకాలో అమ్ముతున్నారు. ప్రభుత్వానికి ఎంతో నష్టం కలుగుతోంది. దొంగతనంగా ప్రజలు త్రాగే అలవాటయి.

ప్రభుత్వ ఆదాయం పోగొట్టుకొంటూ, యిప్పుడు యీ విధంగా taxation పెంచినంత మాత్రాన లాభంలేదు. Taxation పెంచితే దానివల్ల కరప్షనే ఎక్కువగుతుంది. ప్రభుత్వానికి ఆదాయం పెరగదు. దొంగతనంగా గీయటం ఎక్కువై గవర్నమెంటుకు ఆదాయం వచ్చే అవకాశం ఉండదని మనవిచేస్తున్నాను. గంజాయి చెట్లు ఉన్నవి. మెరప తోటలు ప్రతి తోటలో గంజాయి మొక్కలు ఉన్నవి—తెలంగాణాలో పట్టుకునే నాథుడు లేడు. గంజాయి మామూలై ప్రతివారు త్రాగే అలవాటు అవుతోంది. గట్టి చర్యలు తీసుకొని సరిగా ప్రొహిబిషన్ అమలు చేస్తే గాని లాభంలేదు. కల్లులో adulteration ఎక్కువై త్రాగేవారికి చాలహానికరంగా ఉన్నది. దీనిలో సింద్రి ఆమ్మోనియా ఉపయోగిస్తున్నారు. దీనివల్ల lungs చెడిపోయి చాలమందికి T. B. వస్తున్నది. ఒకసారి పట్టణ ప్రాంతాలలో ఉన్న కల్లును చూసినట్లయితే మనకు స్పష్టంగా కనబడుతుంది. అందులో సగం నీళ్ళే కాకుండా తేయాకు వేయడం, spirit కలపడం నా నా విధాలుగా చేసి పూర్తిగా త్రాగేవాడి అనారోగ్యానికి దారితీస్తున్నది కాబట్టి strict గా వాడి మీద అధికారులను నియమించి ఏ percentage లో ఆల్కహాలు ఉండాలనో దానికన్న ఎక్కువ ఉన్నప్పుడు అమ్మకుండా ఉండడానికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. ఈ Act ప్రకారం ఆంధ్రలో గీసిన కల్లు తెలంగాణలో అమ్ముకోవచ్చునని యున్నది. వాడు ఎట్లా తెచ్చుకోవాలి? లొట్టి తీసుకువస్తే నురుగు ఎక్కువై కల్లు లోపలికి పోయే అవకాశం ఉన్నది. ఆంధ్రలో గీసిన కల్లు తెలంగాణాకు ఎట్లా వస్తుంది? విజయవాడలో తాటి చెట్లు ఉన్నాయి. కల్లు గీసుకొని రైలులో తీసుకురావాలి. మనుష్యులు తీసుకు వచ్చినప్పుడు మధ్యలో వాడికి ధూప్ అయితే త్రాగవచ్చు. అక్కడ మద్యనిషేధం. వాడు త్రాగడానికి వీలులేదు. వానికి లైసెన్సు లేదు. కాబట్టి యిది విచారించదగ్గ విషయం. ఎంత తొందరగా వీలు అయితే అంత తొందరగా మద్యనిషేధాన్ని ఎత్తివేయాలి. ఈ taxation ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. Taxation ను పెంచడం కంటె taxation తగ్గించినట్లయితే ఎక్కువ collections రావడానికి అవకాశం ఉన్నదని, prohibition తొందరగా ఎత్తివేయాలని మీ ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, Excise గురించి దుగ్గిరాల గోపాలకృష్ణయ్య గారు ఒకమాట చెప్పారు. ఇప్పుడు మా జిల్లా మంత్రి గారు వున్నారు గనుక ఆపేరు జ్ఞాపకం వచ్చినది. అమ్మా, మీరు ఎప్పుడైనా పాటలు ఎరుగుదురా అన్నారు. ఎరుగుదుము, పండు పాట ఎరుగుదుము, సీతాఅమ్మ వారి పాట ఎరుగుదుము అన్నారు. మీకు కొత్త పాట నేర్పుతాను. కల్లు పాట నేర్పుతున్నాను. నేర్చుకోమన్నారు. కల్లుపాటలు వద్దులెమ్మన్నారు. అందువల్ల Prohibition తయారు చేశారు. దాని ఫలితం ఏమిటి ? అప్పుడు ఊరు మొత్తానికి ఒకటే దుకాణం వుండేది. ఇప్పుడు ఇంటింటికి ఒక దుకాణం. ఈ Excise Bill ఎట్లాంటిది అంటే—ఆ పాత rules ఏవైతే ఉన్నాయో వాటన్నిటిని కలిపి అచ్చువేయిస్తాము అంటున్నారు. దానిలో పెద్ద వివాదం వున్నది. Prohibition అమలు జరపమని ఒకరు, అమలు జరపనక్కరలేదు, Excise నడపాలని

ఒకరు. ఇప్పుడు రెండు failures. Prohibition ఆంధ్రప్రాంతంలో ఉన్నది. ఎవరికి ఎప్పుడు ఏమి కావాలంటే అది వస్తుంది. వీళ్ళకే కాదు. అడుగుడి ఇవ్వబడును అని బైబిల్ లో ఉన్నది. మనవారిని అడిగారు. ఇచ్చేవారు మన గవర్నమెంటు. టి. యస్. రాజుగారు పెద్ద కాంగ్రెసు నాయకుడు విజయడలో. వారికి ఇక్కడ పెద్ద స్థలం యిచ్చారు. ఎందుకు అంటే బ్రాందీ తయారుచేయడానికి. 'రమ్' అదేదో పేర్లు చెప్పారు నాకు తెలియదు ఆ సంగతి. ఇక్కడ unstarred questions లో reply లో వచ్చినది. ఈ బిల్లును గురించిన details చదవలేదు.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :— రమ్ taste చేసి చూడండి. చాలా బాగా ఉంటుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— కాంగ్రెసును వదలిపెట్టాము. పెద్దలంతా తాగడానికి వచ్చారు. దేముడు అనేవాడు ఉంటే—ఆ దేముడినికోరేది—నేనే కాకుండా సామాన్యంగా ప్రపంచంలో నీతిగా బ్రతికేవాడు ఎవడుకూడ తాగకుండా ఉండేందుకు ఆశీర్వదిస్తే సంతోషిస్తాను అని కోరుతాను.

Sri G. Sivaiah :—In many countries, people drink. Is it a sin?

Sri C. V. K. Rao :—Who said it is sin, Sir?

Sri K. Govinda Rao :—It is a sin if one drinks too much.

Mr. Deputy Speaker: Possibly the hon. Member is not serious in his observations.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— నైతికమైన భావంతో ఉన్నప్పుడు దానికి అవహేళన ఎంత ఉన్నదో యిప్పుడు అసెంబ్లీలో చూపించడానికి నేను అందరిని allow చేస్తున్నాను. ఆ విధంగా అడిగేవాళ్ళంతా ఒంటరిగా మిగిలిపోతారు. తక్కినవాళ్ళు వస్తారు. సమాజంలో ఉన్నదిగదా sin గావా అని sin కాని commit చేస్తున్నారు దానిని ఏదైనా ఒక దారిలో పెట్టి యిష్టం లేనివాళ్ళు అయినా దానితో ప్రభావితం కాకుండా చేస్తే నేను సంతోషిస్తాను. రెండు విషయాలు మాత్రం దీనిలో చెప్పదలచుకొన్నాను. ఈ బిల్లు చాల exhanstive bill. అందువలన Select Committee కి పంపిస్తే అక్కడ ఉన్నటువంటివారు legal గా గాని, యితర విషయాలలో ఉన్న అనుభవాలు ఉపయోగపరచుకొని, రెండుబిల్లులు కలుపుతున్నారు కనుక వివరంగా చెపుతారు. దీనిలో regulation కూడ ఉన్నది. కల్లుదుకాణాలు పెట్టేచోట ఎక్కడైతే పిల్లలు చేరుతారో, జనసముదాయం చేరుతుందో అక్కడ మాత్రం పెట్టకూడదని ఉన్నది. తక్కినవే అమలు జరుపలేరు. ప్రభుత్వం అదైనా జరపవలసిందని కోరుతున్నాను. ఇది పెట్టేటట్లయితే rules లో చిక్కులువస్తే పోలీసువాళ్ళు డబ్బు చేస్తున్నారు అన్నారు. Prohibition పెడితే rules లేకుండానే వాళ్ళు డబ్బు కాజేయడానికి వీలు ఉన్నది. అందువలన యిది చాల delicate ఒకరు తేల్చేదికాదు. మన రాజ్యం ఎవరిచేతిలో ఉన్నది అంటే తాగేవారి చేతిలో ఒకరికి ఉంటే అంతకన్న ప్రబలంగా రాజకీయపు హక్కు ఎవరి చేతిలో ఉన్నది

అంటే వ్యాపారం చేసే boot leggers ఉన్నారు. దుకాణాలలో అమ్మేవారు వాళ్ళచేతిలో ఉన్నదని చెబుతున్నాను. అది మంత్రులు స్వంతగా లేకపోయినా వారి influences ను వాళ్ళను కట్టుకోగలిగినటువంటి స్థితిలో వారి ప్రభావం ఉన్నది అది మరచిపోవద్దు. దానినేదైన నిషేధించగలిగినస్థితి ఉన్నది అంటే అది నడపవలసినవారు ఎవరు? మీ department. Excise department గాని, prohibition department గాని. కాని అసలు సమాజం అంతా prohibition department తో అవినీతి నేర్చుకోవలసినంత స్థాయికి వెళ్ళిపోయింది. ఈ Act ను regulate చేసే పద్ధతిలో ఉంచండి. క్రొత్తకుర్రవాళ్ళను నాశనం చేయకుండా ఉండేటటువంటి provisions ఏవైన ఉండేటట్లయితే ఉంచండి. త్రాగుతాము అని వాళ్ళు త్రాగుతూ ఉంటే లంచం యివ్వలేదు అనేపేరుతో కేసులు పెట్టకుండా ఉండేవని చేయండి. దారినపోతూఉంటే త్రాగేవాళ్ళ ప్రమాదం లేకుండా వాళ్ళు యిళ్ళకు వెళ్ళగలిగే స్వేచ్ఛ ఉండేందుకు main roads మీద, జనం క్రిక్కిరిసి ఉండేచోట లేకుండా చేయమని నేనుకోరుతున్నాను. దీనిని select committee కి పంపించమని కోరుతున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—అధ్యక్షా, ప్రొహిబిషన్ మినిష్టరు గారు House లో పెట్టినబిల్లు అతుకుల బొంతగా కనబడుతున్నది. అతుకుల బొంత అంటే తెలంగాణావారికి తెలుసు. ఆంధ్రులకు తెలియదు. ఇక్కడ బొంతకు అన్ని మాసికలువేసి కప్పుకుంటారు. ఆ విధంగా ఎప్పుడో 60 సంవత్సరాలకు ముందు Hyderabad లో చేసిన Act లో నుంచి కొన్ని sections తీసుకొని, మద్రాసు, మైసూరు రాష్ట్రాలలో ఉన్న Act లో నుంచి కొన్ని సెక్షన్లు తీసికొని యిదంతా తయారుచేసి అసలు ఈలాభాలు అంతా గవర్నమెంటు సర్వెంట్స్ కే చేసినట్లు కనబడుతున్నది. ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంటేనే corruption అంటారు. Excise department అంతకన్న corrupted department అనిపేరు ఉన్నది అటువంటప్పుడు ఈ ప్రభుత్వము ఆలోచించకుండా ఈ అవకతవకలు చేయడం బాగా ఉండదేమోననుకుంటాను. ప్రజా రాజ్యం అన్నప్పుడు ప్రజలకు అనుకూలంగా ఉండాలంటే వారి opin;on మనం gain చేయాలి. Public opinion కు పంపించాలి. ఏదో మనం యిక్కడ కూర్చొని pass చేసుకుంటాము. ఆ తరువాత వాళ్ళపైనవచ్చే ఒత్తిడిలు, వచ్చేకష్టనష్టాలు మనకు తెలియవు. ప్రజలయొక్క opinion ముందు తీసుకోవాలి. ఏదైనా pass చేయాలి అంటేముందు, పంచాయితి కమిటీలు, జిల్లాపరిషత్‌లు, ఇంకా ఏవైనా private associations ఉంటే వాళ్ళందరిని పిలచి వాళ్ళందరి ముందుపెట్టి యిది మీకు నచ్చుతుందా లేదా అని ప్రజలకు నచ్చచెప్పాలి. ప్రజల విషయాలు మనం తీసుకువస్తున్నప్పుడు వాళ్ళకు నచ్చచెప్పాలి. నచ్చ చెప్పే బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నదని నేను చెపుతున్నాను. ఆలోచించకుండా యిటువంటివి తీసుకురావడం బాగా ఉండదు. ఈ బిల్లు తెలంగాణాకు మాత్రం అప్లై అవుతున్నది. ఆంధ్రను పూర్తిగా వదలి పెట్టారు. ఆంధ్ర ప్రదేశ్ అయిన తరువాత ఆంధ్రకు తెలంగాణాకు ఉండాలి. ఇక్కడ తెలంగాణా వాళ్ళు ఏ బాధలైనా పడాలి. లాభాలు వాళ్ళతో పొందాలి.

ఆంధ్రలో మాత్రం ఏ కష్టం లేకుండా ఉన్నది. తెలంగాణాలో 16 కోట్ల రూపాయలు దీనిపై ఆదాయం వస్తున్నది. ఈ 16 కోట్లతో developmental programmes అనేకం మనం చేసుకోనడానికి అవకాశం వున్నది. ఈ బిల్లు తెలంగాణాకు మాత్రమే సంబంధించినది. ఆంధ్రలో పరిస్థితి వేరుగా వున్నది. ఒకే రాష్ట్రం అన్నప్పుడు యీ తేడా ఎందుకు వుండవలసివస్తున్నదో అర్థం కావడం లేదు. ఇక్కడ వున్న 288 మంది సభ్యులలో 144 మంది కాంగ్రెసు సభ్యులు సంతకాలు పెట్టి, ఆంధ్రలో దీనిని రద్దు చేయవలసిందిగా చెప్పారు. మొత్తం అపోజిషన్ సభ్యులు అంతా దీనిని రద్దు చేయమని చెప్పాము. ఇంత మంది సభ్యులు కోరుతున్నా ప్రభుత్వం త్రోసివేస్తున్నదంటే—యిది చాలా అన్యాయంగా వున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—ఆ సంతకాలు పెట్టింది మేము; వారు కాదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— గోవర్ధనరెడ్డి ధైర్యంగా మాట్లాడు తున్నాడు. వారికి ఆ మాత్రం ధైర్యం కూడా లేదు. 'మత్తు పదార్థాలు' అన్నారు. ఆ విషయం కూడా నేను మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను. ఈ కల్లు తయారు చేసేవారు, అమ్మేవారు, కంట్రాక్టర్లు యీ కల్లులో ఎంటిపంటి ఘండాలమైన పదార్థాలు కలుపుతున్నారో చెప్పలేము. త్రాగేవారు ఏ మాత్రం కూడా త్రాగలేకపోతున్నారు. ఎంతోమంది చనిపోతున్నారు కూడా. ఎంతమంది రోగులుగా అయిపోతున్నారో చెప్పలేము. అలాగే ధరలు కూడా విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇదంతా బీదవారిపైన పడుతున్నది. సత్యనారాయణరావుగారు చాలా మంచివారు. వారు యీ విషయాలను దృష్టిలోకి తీసుకుంటారని ఆశిస్తున్నాను. ప్రతిదానికి కేంద్రం వైపు చూడడం మనకు అలవాటు అయిపోయింది, వారే మనకు దిక్కు. అట్లా గాకుండా, శాంతంగా కూర్చుని మన వనరులు. వాటిని ఏ విధంగా సంపాదించు కోవాలి, ఏ విధంగా ఖర్చు పెట్టాలి అనేది ఎందుకు ఆలోచించకూడదు ? మనకు వచ్చే ఆదాయం ఎందుకు పోగొట్టుకోవాలి ? వారి దయాభిక్షంపై మనం ఎంత కాలం ఆధారపడాలి ? మనం సెంటర్‌ను భిక్షమడుగుతూవుంటాము. వారు ఫారిన్ కంట్రీస్‌కు పోయి భిక్షమెత్తుతూ వుంటారు. ఇది పద్ధతి, మన స్టేట్‌ను ఏ విధంగా డెవలప్ చేసుకుందామనే ఆలోచనేలేదు యీ ప్రభుత్వానికి. అందువలన, దీనిని యీ విధంగా తొందరపడి చేసుకోవడంకంటే, పబ్లిక్ ఒపీనియన్‌కు పంపించడం అవసరమని మనవిచేస్తున్నాను సెలెక్టు కమిటీకి కూడా పంపించాలని కోరుతున్నాను. ఈ విషయాన్ని తప్పకుండా మంత్రిగారు దృష్టిలోకి తీసుకుంటారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. వెంకటరావు :—అధ్యక్షా, మంత్రిగారు యీ బిల్లుయొక్క స్టేట్‌మెంట్ ఆఫ్ అబ్జెక్ట్సులో—మత్తుపదార్థాల ఉత్పత్తి రవాణా సక్రమంగా జరగాలని, దొంగసారా అమ్మకం తగ్గించాలనే ఉద్దేశంతో యీ బిల్లు ప్రతిపాదిస్తున్నామని చెప్పారు, బాగానే వుంది. అంతేగాక తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలలో యూనిఫార్మిటీ ఉండాలనేదికూడా ఉద్దేశముగా చెప్పారు. అయితే, తక్కిన

విషయాలలో యూనిఫార్మిటీ అక్కరలేదా ? 150 మంది కాంగ్రెసు సభ్యులు సంతకాలు పెట్టి మెమొరాండం యిచ్చారు. కనీసం సెలెక్టు కమిటీకి పంపించడం, పబ్లిక్ ఒపీనియన్ ఎలిసిట్ చేసుకొనడానికి ప్రయత్నిస్తే బాగుంటుంది. అదికూడా జరగలేదు. అంతేగాక, ఎక్సయిజ్ డిపార్టుమెంటు అంటే — దానికి మారుపేరు 'అవినీతి' అని దేశంలోని అందరికి తెలుసు. ఒక్కొక్క ఎబ్ ఇనస్పెక్టరు — పోస్టింగ్స్ ఫలానా చోట కావాలని, ఫలానా ప్రాంతంలో కావాలని పెద్ద రష్. చిన్నచిన్న వారిని పట్టుకుంటారు ; పెద్దవారిని వదిలిపెడుతూ వుంటారు. ఒక పద్యం గుర్తుకు వస్తున్నది. 'రాజు వ్యభిచారి అయిన రసికుడందురు

తాగి తందనాలాడిన భోగియందురు

మాట దప్పిన మంత్రాంగపరుడటందురు'....ఆవిధంగా

వున్నది. చిన్నవారిని పట్టుకుని వున్నవీ లేనివీ కేసులు పెడుతూ వుంటారు. పెద్ద వారితో లాలూచీపడి చూసికూడా ఊరుకుంటారు.

ఈ బిల్లుకు సంబంధించి విషయాలు వివరంగా గౌరవసభ్యులు చెప్పారు. ట్రీ టాక్స్ చాలా ఎక్కువగా పెంచారు. అసలే గీత పారిశ్రామికుల జీవనభృతి చాలా కష్టంగా వున్నది. వారికి తగు ఉపాధి కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది. అంతేగాక, ఉద్యోగులకు చాలా అధికారాలు యిచ్చారు. ఇదివరకు క్రింది ఉద్యోగులు లంచాలు పుచ్చుకుంటూ, చిన్న మొత్తాలతో పోయేది; ఇప్పుడు పెద్ద ఉద్యోగులకు పెద్ద లంచాలు ఇవ్వవలసిన అవసరం ఏర్పడుతున్నది. అంతేగాక శిక్షలు పెంచుతూ 'ఇంప్రిజెన్‌మెంట్ విత్ ఫైన్' అన్నారు. రెండు సంవత్సరాలు శిక్ష, పెద్ద మొత్తాలు జరిమానా వేస్తే ఆఫీసర్సుకు ఇంకా ఎక్కువగా సంపాదించు కొనడానికి ఆస్కారం ఏర్పడుతుంది. డిఫరెంట్ పనిష్‌మెంట్ పెట్టడం బాగుండ లేదు. సెక్షన్ 20 లో టాపర్స్ చిల్డ్రన్‌ను దీనిలో పెట్టకూడదు అన్నారు. వారికి మొదటినుండీ అదే ఉద్యోగం కావడంవలన, వారు చిన్నప్పటినుండీ అందులో పెరగక తప్పదు. ఇది సెల్ఫ్ ఎంప్లాయ్‌డ్ సెక్టర్. లేకపోతే పెద్దవారైనతరువాత వారు తమ వృత్తిని సక్రమంగా చేసుకొనడానికి వీలు వుండదు. అందువలన, ఇది తొలగించాలని కోరుతున్నాను. అలాగే క్లోజ్ చేసే పిరియడ్‌కు కౌంటర్‌కు రెమిషన్ యివ్వడం న్యాయం. ఆ ప్రొవిజన్ యిందులో లేదు. దానిని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. శిక్షలు పెంచడం, ట్రీ టాక్సు పెంచడం వుంది. కొన్ని కేసెస్‌లో ప్రతి ఒక్కరు పర్సనల్ కన్‌జంప్షనుకు మాన్యుఫేక్చరు చేసుకుంటే తప్పులేదు అన్నట్లుగా వుంది. పర్సనల్ కన్‌జంప్షను అంటే డివైడింగ్ లైన్ థిన్‌గా వున్నది...

శ్రీ వి. సత్యనారాయణరావు :—తప్పు లేదని కాదు. సొంతంగా తయారు చేసుకునేవారికి పర్మిషను యిస్తే యివ్వవచ్చునని తప్ప....

శ్రీ వై. వెంకటరావు :—ఆ డివైడింగు లైను థిన్‌గా వున్నదికాబట్టి ఇది కష్టసాధ్యమని మనవిచేస్తున్నాను. ఇది విపరీతమైన పరిణామాలకు దారి తీస్తుంది కాబట్టి యీ బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను. ప్రొహిబిషనుగురించి సమగ్రమైన

యూనిఫారం బిల్లు తెద్దామనుకున్నప్పుడు — ఆంధ్రలో ఎక్సైజ్ మద్యనిషేధము వర్తింపచేయడం తీసేసినతరువాత ట్రీ టాక్సు సంపాదనను ఎస్టాబ్లిష్ చేయడం— అప్పటి ఆర్థిక మాంద్యం తక్కువ వుండవచ్చు, ఎక్కువ వుండవచ్చు— ఆ విషయం ఇప్పుడు బోధపరచడం బాగా లేదని మనవిచేస్తూ, దీనిని వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ బి. పాపిరెడ్డి (ఆలూరు):— అధ్యక్షా, ఈ బిల్లు ప్రవేశపెట్టిన మంత్రి గారిని మా ప్రాంతమునకు ఎక్సైజు నేరా మంత్రి అంటారు. అది వారి తప్పు కాదనుకోండి. అసలు ప్రభుత్వ పద్ధతిలోనే యీ విధానం కనబడుతోంది. ఇందాక డాక్టరుగారు చెప్పినట్లు అర్ధనారీశ్వరుడు మంత్రిగారు కాదు కాని అసలు ప్రభుత్వమే ఆ పద్ధతి అవలంబిస్తోందని నా నమ్మకం. ఆ విధానంలో వచ్చే యిబ్బందులు తరవాత చెబుతాను. ఇప్పుడు మన మంత్రిగారు చేయవలసిన పని ఎక్సైజు మంత్రిగా యీ ప్రాంతంలో ఇనకం ఇంప్రూవ్‌మెంటుకు చాల శ్రద్ధ తీసుకోవలసి వుంటుంది. మా ప్రాంతములో ప్రొహిబిషను పేరుతో [illegible]ను ప్రయోగము చేయడానికి చాలా ప్రయత్నాలు చేయవలసివస్తోంది. ఇటువంటి విధానాలు మామూలుగా ప్రభుత్వంలో చూస్తూనే వున్నాము. మంచి, చెడు రెండూ కూడ సైమల్టేనియస్‌గా జరుగుతూనే వున్నాయి. చక్కర వ్యవహారంలో కూడ చూడవచ్చు. 60 పర్సంటు వైట్ మార్కెటు, 40 పర్సంటు బ్లాకు మార్కెట్. అదేమాదిరిగా ఎక్సైజు డెవలప్‌మెంటు 40 పర్సంటు ఏరియాలో, ప్రొహిబిషను ప్రమోషను 60 పర్సంటు ఏరియాలో. ఈ పరిస్థితులలో ఏమి చేయాలనేది అర్థం కావడము లేదు. పూర్తిగా యీ ప్రొహిబిషను రద్దు చేస్తే మంచిదని నా వుద్దేశం. ప్రొహిబిషను రద్దు చేయాలనేవారు కూడ— ఈశ్వరీబాయిగారు కూడ చెప్పారు— కాంగ్రెసువారు జాస్తిమంది వున్నారు. నాకు తెలిసినవారు కూడ చాలమంది వున్నారు. వారంతా కూడ— మనస్ఫూర్తిగా విప్పు లేకుండా చెప్పమంటే ప్రొహిబిషను రద్దుచేయడానికే ప్రిఫర్ చేస్తారు.

శ్రీ సి. వి. కె. రావు:— సంఖ్య చెప్పమనండి.

శ్రీ బి. పాపిరెడ్డి:— అది కొంచం రహస్యం. పర్సనల్ మేటర్ అది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— అందులో రావుగారు కూడ వున్నారా అని.

శ్రీ బి. పాపిరెడ్డి:— సి. వి. కె. రావుగారు ఇంగ్లండులో వున్నప్పుడు వున్నారు, ఇప్పుడు లేరు. ప్రొహిబిషను ఎట్లా రద్దు చేయాలంటే— యాజ్ అ ఫస్ట్ స్టెప్ యిట్ యీజ్ రిపీల్డ్ ఇన్ ఆంధ్ర ఏరియా అని ఇందులో వున్నది కాబట్టి ప్రభుత్వానికి దీనిని తీసివేసే ఉద్దేశం కనబడుతోంది.... తొందరగా తీసేయాలని నా కోరిక. ఎక్సయిజు అండ్ ప్రొహిబిషను సైమల్టేనియస్ యింప్లిమెంటేషనులో ఒక ప్రమాదం వుంది ఇక్కడ నుంచి బెజవాడ పోతుంటే పాలేరు దాకా దర్జాగా బ్రహ్మానందస్వాముల మాదిరిగా పోవచ్చు అక్కడ నుంచి ఎవరు పట్టుకుంటారో, ఏమోనని దాచిపెట్టుకొని, త్రాగిపోవలసి వస్తోంది. ఇటువంటివి లేకుండా ప్రొహిబిషను స్క్రాప్ చేస్తే మంచిదని నా వుద్దేశం.

గాంధీ సెంటినరీ అంటున్నాము. గాంధీగారి ఆత్మశాంతికే దీనిని తీసేస్తే మంచిదని చెబుతూ మనకు జనసంబంధ శాఖ వున్నది కాబట్టి దాని తరఫున గ్రామ గ్రామాల బాపూజీ భజన మండలులు ఏర్పాటు చేసి యీ ప్రొహిబిషను కెంపరెన్ను ప్రావగాండ చేయిస్తే మంచిదని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. శివయ్య:— వారు బాపూజీ అన్నారు గాంధిమహాత్ముడా లేక మన మంత్రిగారా?

శ్రీ ఓ. పాపిరెడ్డి:— నేషనల్ బాపూజీ కాదు; మన లోకల్ బాపూజీ.

శ్రీ వి. సి. కేశవరావు:— అధ్యక్షా! ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపించివుంటే బాగుండేదేమో. ఎందువల్లనంటే ఇది చిన్న అమెండుమెంటు బిల్లు మాత్రమే కాదు. చిన్న చిన్న అమెండుమెంటు బిల్లులు చెప్పకుండానే శాసన సభకు తీసుకురావచ్చు. కాని ఒక పాలసీ మీద బిల్లు పెట్టేటప్పుడు ప్రజల యొక్క ఉద్దేశాలు తెలుసుకున్న తరువాత పెట్టడం మంచిదేమో. రాష్ట్రంలో ప్రొహిబిషను పోవాలని కొంతమంది, ప్రొహిబిషను తెలంగాణాకు ఎక్స్‌టెండు కావాలని కొంతమంది – భిన్నాభిప్రాయాలు తెలుపుతున్నారు. అటువంటప్పుడు యీ ఎక్సయిజు బిల్లు మనం ఒక్క తెలంగాణాకే వర్తింపజేస్తామని చెప్పడంలో అర్థం లేదు. ఆంధ్రలో చేసిన బిల్లులన్నీ కూడ తెలంగాణాకు వర్తింపజేయాలని ఒక ప్రక్క చెబుతూ యీ బిల్లు మాత్రం తెలంగాణాకేవుండాలని చెబుతున్నారు. ప్రొహిబిషను డిపార్టుమెంటు విషయం చూస్తే షేక్స్పియర్ చెప్పిన మాటలు జ్ఞాపకం వస్తున్నాయి. ఫ్రెయిలిటీ దై నేమ్ యీజ్ ఉమన్ అని హామ్లెట్‌లో చెప్పారు. ప్రొహిబిషను డిపార్టుమెంటులలో కరప్షను అని చెప్పవలసివుంటుంది. ప్రొహిబిషను కంట్రోలు చేయలేకపోయాము. శాసనాలు చేస్తున్నాము. అమలుపెట్టగలిగితేనే శాసనాలు చేయాలిగాని నంబర్ లెస్‌గా శాసనాలు చేసి ప్రజల ముందు పడేస్తామంటే అర్థం లేదు. ప్రొహిబిషను పెట్టాము. ఎంతవరకు కంట్రోలు చేయగలిగామనేది ఆలోచించుకోవచ్చు. మంత్రిగారికి బాగా తెలుసు, హైదరాబాదు నుంచి బెజవాడ పోతుంటే దాదాపు 20-30 మైళ్ల వరకు కల్లుదుకాణాల నుంచి వాసన వస్తూనే వుంటుంది. రోడ్డు మీద నడవలేము, కారులు పోలేవు. నిజంగా తాటి కల్లు అంత చెడు వాసన యివ్వదు, అందులో ఏ మందులో కలిపి, పులవబెట్టి, ఒకరోజున తీసిన కల్లును నాలుగు రోజుల వరకు పెట్టి, అందులో నానా ఛండాలం కలిపి యార్రక్ తయారు చేస్తున్నారు. ఇవన్నీ తయారుచేయడానికి పర్మిట్స్ యిస్తున్నాము అంటున్నారు. మనం ఒక కొత్త క్లాసును తయారుచేస్తున్నాము అని చెప్పాలి. ఈ బిల్లు తెస్తామని అనుకునేటప్పటికి వందల, వేల అర్జీలు వచ్చాయి. మేము సారా తయారు చేస్తాము, మేము యార్రక్ తయారుచేస్తాము బ్రాంది తయారు చేస్తాము అని— మంత్రిగారికీ, ఎక్సయిజు మంత్రిగారికీ వచ్చాయి. అది అందరికీ తెలుసు. క్రొత్తగా ఒక క్లాసు తయారుచేసి, ఒక డిపార్టుమెంటు తయారుచేయడానికే యీ శాసనాలు చేస్తున్నామేమో అర్థం కావడంలేదు. ప్రొడక్షను, సేల్ అండ్ డిస్ట్రిబ్యూషన్ అన్నారు. ఈ బిల్లులో తయారు చేయడం, దానిని

అమ్మడం — హోటళ్లలో అమ్మకాలను గూడ ఒక క్లాజు వుంది. ఏ హోటళ్లలో అమ్ము గలుగుతున్నారు? ఆంధ్రదేశంలో ఒక ప్రొహిబిషను సబిన్స్పెక్టరు వున్నారంటే వారి యిష్టం వచ్చినచోట యిష్టంవచ్చినన్ని పర్మిట్స్ యిస్తున్నారు. అది మంత్రిగారికి తెలియదా? మంత్రిగారుకూడా నిన్నటివరకు ప్రజలలో తిరిగినవారే కనుక బాగానే తెలిసి ఉండవచ్చును. Production, sale control చేస్తాము అంటున్నారు ఆంధ్రలో ఏమి జరుగుతుందో చూస్తే వుంటిరి. ఒక్కొక్క గ్రామంలో ఒక్కొక్క ఇంట్లో ఒక brewry ఉన్నది. దానిని కంట్రోలు చేయగలుగుతున్నారా? నా నియోజకవర్గంలో స్నేహితులు ఫలానాచోట రోజుకు ఏడు కుండలు తయారవుతున్నాయి, పట్టుకుంటారా అంటే ప్రొహిబిషన్ ఆఫీసరును అడగండి అని అన్నారు. అంతకంటె చెప్పగలిగిందిలేదు. ప్రొహిబిషన్ ఇన్స్పెక్టర్లు స్వంతంగా లైసెన్సులు ఇచ్చి డబ్బు తీసుకుని పెట్టిస్తున్నారు. దీనిని కంట్రోలు చేయడానికి ఇంకా ఆఫీసర్లను వేస్తామని అంటున్నారు. ఆఫీసర్లకు అయ్యే ఖర్చు ఇంకా తేలలేదు అన్నారు. ఫైనాన్షియల్ విషయంలో అది తెలుపలేదు. ఉద్యోగాలు మాత్రం కలెక్టర్లు, సూపరింటెండెంట్లు, ఇన్స్పెక్టర్లు అంటూ పెంచివేస్తున్నారు. దేశంలో డబ్బు లేదు అంటూ ఉద్యోగాలను తగ్గించివేస్తున్నాము. 10% cut అంటున్నాము. కూడులేని స్కూలు టీచర్లకుగూడా ఉద్యోగం లేకుండా పోతోంది. ఇట్టి స్థితిలో క్రొత్త staff వేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. దానికి ఖర్చు ఎంత అవుతుంది, ఆదాయం ఎంత వస్తుంది చెప్పలేదు. బిల్లులో ఆదాయం ఏమిటి, ఖర్చు ఏమిటి అనేది చూపించాలి. ఈ defect ఉంది బిల్లులో మాత్రమే కాదు. మనవద్దకు వచ్చే అన్ని బిల్లులోను ఫైనాన్షియల్ స్టేటుమెంటు చూపించడంలేదు. కారణం తెలియదు. శాసనసభ సిద్ధాంతం ఏమిటో తెలియదు కాని ఏ బిల్లు అయినా తయారుచేసినపుడు బాగోగులు చెప్పాలి, ఫైనాన్షియల్ aspects చెప్పాలి, లాభనష్టాలు చెప్పాలి. క్రొత్త లైసెన్సులు ఇస్తాము అంటున్నారు, ఎవరికి ఇస్తారో తెలియదు. Favorites ఎవరైనా కొంతమందికి ఇస్తారేమో తెలియదు. లచ్చన్నగారు చెబుతూండేవారు — కల్లు గీసేవారు ఉద్యోగం లేకుండా ఉన్నారు; తాటికల్లు గీసుకోడానికి పర్మిట్లు ఇవ్వండి అని. గీసుకునే కమ్యూనిటీకి ఉద్యోగాలు లేకుండాపోతున్నాయి; middlemen ను తయారు చేస్తున్నాము; క్రొత్త పర్మిట్లు ఇవ్వడం మొదలుపెట్టారు. ప్రొహిబిషన్‌ను ఉంచదలచుకుంటే అన్ని ప్రాంతాలకు extend చేయండి. దానిని కంట్రోలుచేయండి. చేతగాదు అంటారా సర్వోదయసంఘంవారికి అప్పగిస్తే బాగు చేస్తారు. క్లాజు 20 లో చిన్నపిల్లలు కుష్టురోగులు అమ్మకుండా చేస్తాము అన్నారు. ఇందులో women ను కూడా చేర్చాలని నా ఉద్దేశం. కల్లు దుకాణాలలో ఆడవారు అమ్మడం జరుగుతోంది. నేను ప్రత్యక్షంగా చూచిన విషయం చెబుతాను. ఈ మధ్య నేను హైదరాబాదునుంచి కారులో వెళుతూంటే కల్లుదుకాణంలో నుంచి ఆడమనిషి పిలుస్తోంది. ఆడవారిని కల్లుదుకాణాలవద్దకు రానీయకుండా చేయాలని మనవిచేస్తున్నాను. దీనిని అమెండుమెంటుద్వారా పెడితే మంచిదని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఆయుర్వేద మందులని పేరుతో సీసాలలో

సారా పోసి అమ్ముతున్నారు. చాలాచోట్ల జరుగుతోంది. మంత్రిగారికికూడా రిపోర్టులుకూడా వచ్చాయి అనుకుంటాను. ఇటువంటివి కంట్రోలు చేయండి. క్లాజు 39 లో మందులపేరుతో liquors అమ్మకూడదనే అంశం ఉన్నది. ఆయుర్వేద మందుల పేరుతో లైసెన్సులు తీసుకుని చాలా ఆరోగ్యమైన మందు అని చెప్పి అరక్ పోసి అమ్ముతున్నారు. మందుల పేరుతో అరక్ అమ్ముతుండే స్థితికి దిగజారిపోయామన్నమాట. ఇటువంటి మందులను తయారు చేసే కంపెనీలను కంట్రోలు చేయాలి. మొలాసిస్ పర్మిట్లు అందరికి ఇచ్చారు. చిన్న పరిశ్రమలకోసం ఇస్తున్నాము అన్నారు. పశువుల గ్రాసం తయారు చేస్తారు అన్నారు, కనపడిన వారందరికి పర్మిట్లు ఇచ్చారు. ఇదిమనకు చాలా foreign exchange తెచ్చేది. ఇదిఅంతా illicit liquor తయారు చేయడానికి పోతోంది.

శ్రీ వి. సత్యనారాయణరావు :—ఇప్పుడు మొలాసెస్‌కు ఎవరికి పర్మిట్లు ఇవ్వడం లేదు.

శ్రీ వి. సి. కేశవరావు :—ఇప్పుడు ఇవ్వడం లేదేమో. అటువంటి పర్మిట్లు మాత్రం ఇవ్వవద్దు. Genuine గా ఏదైనా cottage industry కి ఇవ్వాలంటే ఇవ్వండి, లేకపోతే foreign exchange తెచ్చుకోడానికైనా పూనుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు :—మొలాసిస్ ఉత్పత్తి తగ్గిపోయింది. పర్మిట్లు ఇవ్వకపోవడానికి కారణం అది. పవర్ ఆల్కహాల్ ఫాక్టరీకోసం ఇచ్చుకోవలసి వస్తుంది.

శ్రీ వి. సి. కేశవరావు :— Land for the tiller అని slogan తెచ్చాము భూములు లేని వారందరికి waste lands ఇవ్వాలని అంటున్నాము. Toddy tappers అందరూ నిరుద్యోగులైపోయారు. అటువంటివారికి లైసెన్సులు ఇచ్చి sweet toddy తయారుచేయడానికి పర్మిట్లు ఇస్తే జీవనభృతి కొంతఅభివృద్ధి చేసినవారము అవుతాము అనుకొంటాను. కల్లువిషయంలో ఈవేళ తీసినది రేపు అమ్మకూడదని అంతఉంటేనేతప్ప ఆరోగ్యం చెడిపోతుంది. మత్తుపదార్థమైతే చాలును; చేసిన పాపాలు మరచిపోడానికో, కష్టాలు మరచిపోడానికో ప్రజలు మత్తులో పడిపోతున్నారు. ఒక రోజున తీసిన దానిని నాలుగు రోజులవరకు మురుగబెట్టి అమ్మించవద్దని చెబుతున్నాను. సరియైన కంట్రోలు ఉంచాలని కోరుతూ ఈ బిల్లును వీలయితే ఆంధ్ర ప్రదేశ్ అంతకూ extend చేయాలని కోరుతున్నాను.

(Mr. Speaker in the Chair)

శ్రీ ఎం. వెంకటనారాయణ :—అధ్యక్షా, ఈ బిల్లును బలపరుస్తూ నేను కొన్ని సూచనలు చేయదలుచుకొన్నాను. మద్య నిషేధం రద్దుచేయాలని చాలా మంది సోదర సభ్యులు చెప్పారు. చెప్పేవారందరు త్రాగుతున్నారా అని నా ప్రశ్న. లేదు, వీరుమాత్రం త్రాగకూడదు; ఇతరులు మాత్రం త్రాగాలి అన్నమాట.

హిందూమతం కాని మహమ్మదీయమతం కాని, క్రైస్తవ మతం కాని ఏ ఇతర మతాలు మద్యపానం మహాపాపం అని చెబుతున్నాయి.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— మీరు త్రాగి యితరులు త్రాగవద్దని చెబుతున్నారు కాబట్టి మేము తప్పకుండా ఇతరులు త్రాగవచ్చును అంటున్నాము.

శ్రీ ఎం. వెంకటనారాయణ :— ఆత్మస్తుతి పరనింద చేసే అధ్యక్షవంచన తప్ప మరేమికాదు. మీరు త్రాగుతున్నారు. మీ మంత్రులు త్రాగుతున్నారు అంటే మహాపాపం అవుతుంది. మీలోను మాలోను కూడా దుర్మార్గులు, సన్మార్గులు అందరు ఉన్నారు. కమ్యూనిస్టు పార్టీవారు మాత్రం త్రాగాలిఅని అంటున్నారా? త్రాగాలనేవారు ఎవరైనా ఉంటే చేతులు ఎత్తండి, త్రాగాలనిఎవరూ చెప్పరు, ఎవరు చెప్పినా ఒకటే. ఇది సరిగా అమలుజరగడంలేదని. దానితో అందరము ఏకీభవిస్తున్నాము. అటువంటప్పుడు serious గా అమలు చేయాలని చెప్పాలి కాని ఎత్తివేయాలని చెప్పడం మహాపాపం అవుతుంది. ఇది మహాత్మా గాంధీకాని కాంగ్రెసుపార్టీ కాని చెప్పింది మాత్రమే అనుకుంటున్నారేమో.. మద్రాసులో డి. ఎమ్. కె. పార్టీవంటివారుకూడా మద్యపాన నిషేధం అమలు చేయాలనే చెబుతున్నారు. ఏకగ్రీవంగా చెప్పేది ఏమిటంటే ఇది సరిగ్గా అమలు జరగడంలేదని; ఇంటింటికి సారాబట్టీలున్నాయని. ఇందులో యదార్థం లేక పోలేదు. అయితే ఏమి చేయాలి. లంచగొండితనం ఎక్కువై పోయిందనిచట్టం ఎత్తివేస్తామా? దొంగతనాలు ఎక్కువ అవుతున్నాయని పోలీసు డిపార్టుమెంటును ఎత్తివేస్తారా? వ్యభిచారం ఎక్కువ అవుతోందని పర్మిట్లు ఇవ్వాలంటారా? అది కాదు. ఉన్న Acts నే సరిగ్గా చేసుకోవాలి. మీ ఇంటివద్ద ఏదైనా సారా బట్టీ పెడితే ఏమి సహకారం ఇస్తున్నారు? ప్రభుత్వానికి ఇచ్చే అండదండలు ఏమిటి? నాకు ఒక కథ జ్ఞాపకం వస్తోంది. అసలే కోతి; కల్లు త్రాగింది; దానిపై తేలు కుట్టింది; తరువాత నిప్పు త్రొక్కింది. చాలా ప్రశాంతమైన చిత్తంతో చేయాలికాని కల్లు త్రాగిన కోతిమాదిరి ఆలోచిస్తే భావాలు వక్ర మార్గంలో ఉంటాయి. అందుచేత యీ విధముగా యేదయినా అమెండుమెంట్సు ఉంటే దానికి యేదయినా కావాలంటే చేయండి. ప్రజలకు కావలసిన సహా కారం యివ్వండి. ఫలానాచోట సారాబట్టీ పెట్టారు అని చెప్పిన తరువాత ప్రభుత్వం తగిన చర్య తీసుకోకపోతే అప్పుడు విమర్శించండి.

శ్రీ ఆర్. మహానంద :— ఆ విధముగా చెబితే చెప్పినవారి యిండ్లు తగలపెడుతున్నారు. రక్షణ యెక్కడ ఉంది?

శ్రీ ఎం. వెంకటనారాయణ :— తప్పకుండా ఉంటుంది. వారి ప్రాణా నికి మా ప్రాణం అడ్డం వేస్తాం. భగవంతుడు గనుక ఉంటే అని గోపాలకృష్ణయ్య గారు చెప్పారు. చాలమందికి యీ నాడు భగవంతుడు జ్ఞాపకం వచ్చాడు యెందుచేతనో?

మిస్టర్ స్పీకర్ :— మీ యిండ్లు తగులబడితే వారు యిండ్లు కట్టించి యిస్తారు.

శ్రీ ఎం. వెంకటనారాయణ :—భగవంతుడు వారికి మంచి ఆలోచనలను సన్మార్గమునుయిచ్చి ఆత్మస్తుతి, పరనిందనుండి వారిని దూరంచేసి సహకరించాలని కోరుతున్నాను. సత్యనారాయణరావుగారి హయాంలో ఆక్టు చాలా బాగా అమలు జరుగుతోంది. వారు యువకులు. గాంధీగారి సిద్ధాంతాలలో విశ్వాసం ఉన్నవారు. ఈశ్వరీబాయిగారు స్త్రీలు కార్మికులు కల్లు త్రాగగా ఆ విధముగా వారి రక్తాన్ని పీల్చి ఆ డబ్బుతో ప్రాజెక్టులు కట్టమంటారు. ఇంతకంటె అన్యాయం యేముంది? స్వతంత్రపార్టీ జన్మదాత శ్రీ రాజగోపాలాచారిగారు చెప్పారు. గ్రామానికి ఒకరిద్దరు ప్రొహిబిషనువల్ల బాగుపడినా చాలు అని ఆయన సుభాషితం చెప్పారు. దానిని దృష్టిలో పెట్టుకుంటే కనీసం గ్రామానికి పదిమంది అయినా బాగుపడతారు. కావాలంటే సర్వే చేయించండి. ఎంతమంది బాగుపడ్డారో యెంతమంది ఆస్తిపరులయ్యారో సర్వేచేయించి తెలుసుకోండి. అంతేకాని హాస్యాస్పదంగా తీసుకోకండి. ప్రభుత్వానికికూడా ఒక హెచ్చరిక చేస్తున్నాను. ఈ చట్టాన్ని రిగరసుగా అమలు జరపండి, కఠినంగా చేయండి. రెండువేల రూపాయలు జరిమానా పెట్టారు. దానిని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. దీనిని నిర్దాక్షిణ్యంగా అమలు జరపడంతప్ప, లేకపోతే యెత్తి వేయడం మంచిది. దయాదాక్షిణ్యాలు లేకుండా అమలుజరపగలిగితే అమలు జరపండి లేకపోతే యెత్తివేయండి. వేరేరకమయిన అభిప్రాయం లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. వెంకటేశం (ధర్మవరం) :—అధ్యక్షా, ఈ బిల్లు ఉద్దేశ్యము మత్తుపానీయముల తయారీ కొనుగోలు అమ్మకము సుంకములు మొదలయినవి సమీకరించి ఆంధ్ర తెలంగాణా ప్రాంతములకు ఒకటే చట్టమును తీసుకు రావాలని ఉద్దేశ్యము. అయితే యిప్పుడు తెలంగాణా ప్రాంతానికి ఆబ్కారీ ఆక్టు అమలులో ఉంది. ఆంధ్ర ప్రాంతములో ప్రొహిబిషను ఆక్టు అమలులో ఉంది. అయితే రెండు ప్రాంతములలో యీ పానీయము ఉంటనే ఉంది. ప్రొహిబిషను ఆక్టు యిటీవలనే అమెండు చేశాము. చేసిన సందర్భంలో మంత్రి వర్యులు చెప్పారు ప్రొహిబిషను పటిష్టముగా చేయుటకు ప్రయత్నం చేస్తున్నాము. శిక్ష యెక్కువగా విధించుటకు కూడా యీ ప్రొహిబిషను ఆక్టులో చూస్తున్నాము. జరిమానాలు కూడా యెక్కువగా విధించుటకు ప్రయత్నం చేస్తున్నాము కనుక ప్రొహిబిషను పటిష్టంగా చేయుటకు ప్రయత్నం చేస్తున్నాము అని యిదే శాసనసభలో మంత్రివర్యులు చెప్పారు. అయితే యీ బిల్లు ఉద్దేశ్యములో యీ ప్రొహిబిషను తీసిన తరువాత ఆ ప్రాంతములో వర్తించుటకు గాను యీ శాసనము పెట్టబడుతున్నది అని మంత్రివర్యులు ఉద్దేశ్యములో తెలియపరిచారు. అయితే యిది సభ్యులను మభ్యపెట్టుటకా, ప్రజలను మభ్యపెట్టుటకా ఒక్కొక్క బిల్లును ఒక్కొక్క తరహాగా తేవడము అనేది అడుగుచున్నాను. ప్రభుత్వమునకు ఒక నిర్ణీతమయిన దృక్పథము లేకుండా ఉన్నది. ప్రొహిబిషను ఉంచి దానిని పటిష్టము చేయుటా లేక ప్రొహిబిషను తీసివేసి యీ యెక్సయిజు ఆబ్కారీ బిల్లును తీసుకువచ్చుటా ఆంధ్ర

ప్రాంతములో ఆనేది ఒక నిర్దేశ్యమయిన సమయం లేనట్లు యీ బిల్లు నుంచి చూపించబడుచున్నది. ఆంధ్ర ప్రాంతములో యిదివరకు యీ ప్రొహిబిషను చట్టం అమలులోకి వచ్చేటప్పుడు సెక్షను 2 మొదలు రిపీలు చేయబడిన అబ్కారీ ఆక్టు 1886 లో "Any Abkari Officer or any person who without reasonable suspicion enters or searches or causes to be searched, any closed place ;

or vexatiously and unnecessarily seizes property of any person on the pretence of seizing or searching or anything liable to confiscation under this Act ;

or vexatiously and unnecessarily detains, searches or arrests any person ;

or in any other way vexatiously exceeds his lawful powers ;

shall, on conviction, before a Magistrate, be punished for each such offence with fi e which may extend to five hundred rupees or with imprisonment for a term which may extend to six months or with both." అని ఉన్నది. ఇప్పుడు ఆ అబ్కారీ ఆక్టు, తెలంగాణా ఆక్టు యీ రెండూ సమీకరించి బిల్లు తీసుకొని రాబడినది. అయితే యీ శాసనం యెప్పుడు అమలులోకి వస్తుందంటే ప్రొహిబిషను ఆక్టు ఆంధ్రలో తీసివేసిన తరువాత అమలులోకి వస్తుందని చెప్పబడుచున్నది. అప్పుడు యీ సెక్షను అన్వయించదు. ఆఫీసర్లపైన శిక్ష విధించుటకు తగిన సెక్షను యీ శాసనంలో లేదు. బ్రిటిషు పరిపాలనలోనే యీ సెక్షను అవసరమని నిర్ణయం చేసినప్పుడు యీ ప్రజాస్వామ్య ప్రభుత్వంలో అటువంటి నియమం యెందుకు గాను చేయకూడదు అని మంత్రివర్యులను అడుగుతున్నాను. మంత్రిగారు ఆ సెక్షను కూడా యీ శాసనంలో పొందుపరచవలసి ఉంటుందని మంత్రివర్యుల దృష్టికి తీసుకు వచ్చుచున్నాను. తరువాత యీ బిల్లు యిప్పుడు తీసుకు వచ్చే ఉద్దేశ్యము యేమిటో కనిపించుట లేదు. ఆంధ్ర ప్రాంతంలో ప్రొహిబిషను రద్దుయ్యే వరకు యిది కోల్డు స్టోరేజిలో పెట్టబడునని అర్థమిచ్చుచున్నది. తెలంగాణాలో తోడనే అమలులోకి వచ్చునని చెప్పబడినది. తెలంగాణాలో తక్షణమే తీసుకు వచ్చుటకు కారణం యేమిటి? అబ్కారీ ఆక్టు ఉంది కదా. అది వెట్టు యేరియా కదా? తెలంగాణా అబ్కారీ ఆక్టు ఉంది కదా, యీ శాసనం యెందుకో అర్థం కాకుండా ఉంది. ఇది ముఖ్యమైన బిల్లు కాబట్టి సమీకరణ చేయడానికి యీ శాసనం తెచ్చినప్పుడు యెందుకు సెలెక్టు కమిటీకి పంపకూడదు, ప్రజాభిప్రాయం యెందుకు తీసుకోకూడదని అడుగుచున్నాను. ఈ బిల్లు లోపభూయిష్టముగా ఉంది అన్న విషయం మంత్రిగారు గమనించి తొందరగా శాసనం చేయవలసిన ప్రమేయం లేదు కాబట్టి సెలెక్టు కమిటీకి పంపవలసినదని కోరుచున్నాను.

శ్రీ కె. బుచ్చిరాయుడు :—అధ్యక్షా, Excise Bill గురించి చెప్పడము అంటే ప్రతి సమావేశములోను ప్రతి సభ్యునికి, ప్రతి డిమాండులోను చెప్పడము అలవాటు అయిపోయినది. ఆంధ్ర ప్రాంతములో Prohibition ని తీసివేయండి అని చెప్పడము ప్రతి సభ్యునికి ఒక విధమైన ఆచారముగా మారినది. ఇంతకంటె

ఏ రామనామం జపించుకొంటే పుణ్యము వస్తుందని భావిస్తున్నాను. Prohibition ని సక్రమముగా అమలు చేయలేనప్పుడు ప్రజలను అనవసరముగా బాధపెట్టడము, ప్రభుత్వానికి నష్టము రావడము జరుగుతున్నది. ప్రతి వారు చెబుతున్నా Prohibition ని గట్టిగా అమలు చేస్తాము అని చెప్పడము జరుగుతున్నది. ఇంతకుముందు వున్న శాసనాలు ఎందుకు పని చేయలేకపోయినవి. ఇంతకుముందు వున్న చట్టాలు అవినీతిని ఎక్కువ చేశాయా, కొత్త చట్టమువల్ల అభివృద్ధి కలుగుతుందా అనేది అడుగుతున్నాను. చట్టాలు చేసినంత మాత్రాన రాష్ట్రాన్ని మనము పరిపాలించలేము. బాధ్యతగల మనము శాసనాలు pass చేసినప్పుడు వాటిని సక్రమముగా అమలు చేసినపుడే ఆ చట్టాలకు విలువ వుంటుంది కాని చట్టాలు pass చేశాము. పని మాది అన్న పరిస్థితి రాష్ట్రములో వున్నట్లయితే చట్టాలకు, ప్రజాస్వామ్యానికి యేమీ విలువ వుండదని మనవి చేస్తున్నాను. చట్టము దారి చట్టానిది, ప్రజల దారి ప్రజలదే అయితే ప్రయోజనము వుండదు. చట్టాలను మన లాభానికి పెడుతున్నట్లు, ప్రజలకోసము కాదు అన్న భావన కలిగితే శాసనసభకు విలువవుండదు. ఈ బిల్లు తెలంగాణావరకు వర్తిస్తుంది. ఆంధ్ర ప్రాంతములో prohibition ని scrap చేసినపుడు వర్తిస్తుందనే భావన కలుగచేశారు. అలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లుగా ఆంధ్రప్రాంతములో prohibition ని scrap చేసినపుడు వర్తిస్తుందనే భావన మన శాసనసభ హుందాతనాన్ని తక్కువ చేసినట్లు అవుతుందని భావిస్తున్నాను. మనము ఒకపని చేసినపుడు constructive గా అమలుకు విలువగావుండేటట్లుగా, ప్రజలకు నీతిని బోధించే విధంగా వుండాలి. ముందు, ముందు ఇలా జరుగుతుందనే భావముతో చట్టాలు చేసినట్లయితే చట్టాలకు విలువవుండదని మనవిచేస్తున్నాను. Prohibition కి సంబంధించి మన పరిస్థితి ప్రతివారికి తెలుసు కాబట్టి చెప్పిన విషయాలను చెప్పడమువల్ల ఉపయోగములేదు. అమెరికాలో అందకత్తె అయిన సినీతార వుండేది. ఆమె తన అందచందాలతో అందరిని ఆకర్షించే శక్తి కలిగివుండేదట. అక్కడున్న బిషప్ ఈమె తెలివితేటలు పాడైపోతున్నవి అలాకాకుండా మానవజాతి పురోభివృద్ధికి ఉపయోగించేలా చేద్దాము అనే ఉద్దేశ్యముతో ఆమెదగ్గరకు వెళ్ళి సంవత్సరానికొలది preach చేశాడట. మంచిదారిలోకి తీసుకొనిరావడానికి ప్రయత్నము చేశారట. చివరకు ఆయన ఆమెను సక్రమమార్గములోకి తీసుకొని రావడములో సఫలీకృతుడైనాడు. కాని ఈయన ఆమె ప్రేమలో పడిపోయాడుట. ఆ విధంగా మేముకూడ చెప్పి, చెప్పి ప్రభుత్వవలలో పడతామేమో అనే భయము వేస్తున్నది. ఆంధ్రప్రాంతములోకూడ prohibition ని తీసివేసి ప్రజలను మంచిమార్గాన పెడితే మంచిదని మనవిచేస్తున్నాను.

శ్రీ సి హెచ్. వెంగయ్య:—అధ్యక్షా, ప్రతి గ్రామములోను ప్రజలు బాగుపడ్డారని గౌరవసభ్యులు మాలె వెంకటనారాయణగారు చెప్పారు Prohibition ని introduce చేసిన తరువాత ఏ కుటుంబముకూడ బాగుపడలేదని నేను అనుకొంటున్నాను. వారి నియోజకవర్గములో ఏమైన గ్రామాలు చూడాలని వుంది. ఏ యే గ్రామాలు, ఏ యే కుటుంబాలు బాగుపడ్డాయి అనేది.

ఈనాడు కాంగ్రెసు ప్రభుత్వాలు పరిపాలిస్తున్నవా లేక సారాయిలు పరిపాలిస్తున్నవా అనేది వుంది. త్రాగనివారికి, త్రాగించనివారికి సంఘములో స్థానములేదు. స్వానుభవముపైన చెప్పిన విషయాలు. ఎంతో బాధ కలుగుతున్నది. ఏ ఆఫీసుకు వెళ్ళినప్పటికీ, కొన్ని కొన్ని విషయాలు వింటూవుంటేను ఈ పరిస్థితులలో ఎందుకు శాసనసభ్యులము అయినామా అనే బాధ కలుగుతున్నది. Genuine causes పైన ఏ ఆఫీసరు దగ్గరకు వెళ్ళి represent చేయాలన్నా పట్టించుకొనేవారు లేరు. అంతా సారాయి సీసాలపైన పని చేస్తున్నది. తెలంగాణాలో హైదరాబాదుతప్ప ఇంకే ప్రాంతము చూడలేదు. హైదరాబాదును, జిల్లాలను ఏమీ తేడాలేదని అనుకొంటున్నాను. అది prohibited area అయినప్పటికి కొంచెమయినా చెప్పుకోడానికి గౌరవము లేకుండా పోయినది. ఏ పల్లెలలో చూసినా, ఏ travellers bungalow లో చూసినా సారాయి సీసాలు దొర్లుతున్నవి. ఇప్పుడు తప్పుచేస్తే పది రూపాయలు fine వేస్తున్నారు. ఆఫీసరుగాని, శాసనసభ్యుడుగాని సమితి ప్రెసిడెంటుగాని ఎవరైన violate చేస్తే deterrent punishment ఇవ్వడానికి అవకాశము వున్నదా? త్రాగినప్పుడు డాక్టరువద్దకు వెడితే మెడికల్ సర్టిఫికెట్ ఇస్తున్నారు. కాని ఇతరులకు ఇవ్వడములేదు. హైదరాబాదు నగరములో 11 అంగళ్ళు వున్నవి. పోలీసుస్టేషనుకు దగ్గరగా వున్నవి. గవర్నమెంటు అనుమతి ముందు వున్నవి. ఇవన్నీ చూసి సహించండి అని మంత్రి [illegible]గారు అంటున్నారు. సహించేస్తే ఎవ్వరూ పట్టించుకొనేవారు లేరు. మేము పిచ్చివారమయిపోతున్నాము. Prohibition ని రద్దుచేయాలని అందరికీ వున్నది. ఎటూ రద్దుచేయరు. మునిసిపాలిటీలో పిచ్చి పిచ్చి అంగళ్ళు వున్నవి అని పేపర్లలో వచ్చినది. తెలంగాణా ఆఫీసర్లను prohibited areas కి వేయవద్దు. ఇక్కడ త్రాగుడుకు బాగా అలవాటుపడినవారు అక్కడకు వెళ్ళిన తరువాత అలవాటు మానుకోలేరు. ఆ అలవాటు ప్రకారం ప్రవర్తించాలంటే వారికి వీలుకాదు. చేతకానివారు ఆ ప్రాంతములో [illegible] ఇరుకునపడి పోతున్నారు. అందువల్ల తెలంగాణా ఆఫీసర్లను ఇబ్బందిలేకుండా ఈ ప్రాంతములోనే వుంచాలని మనవిచేస్తున్నాను. తెలంగాణాలో నాకు అనుభవమువున్నది. అక్కడ prohibition act ఎలా అమలుజరుగుతున్నదనేది. దారినపోయే వారిని పట్టుకొనివచ్చి దొంగ పేరు వ్రాసి fine వేయడము అలవాటు అయిపోయినది. శిక్ష పెట్టడమువల్ల ఎంతోమంది అమాయకులను ఉసికొల్పి ఆ శిక్షకుకూడ లొంగిపోయే పరిస్థితి వస్తుందేమో! అని అభిప్రాయపడుతున్నాను. కట్టుదిట్టము చేస్తామని చెబుతున్నారు. మాకు ఏమాత్రము అటువంటి ఆశ లేదు. పోయినప్పటికి పోయిన సంవత్సరానికి, ఈ సంవత్సరానికి ఏదైన కొంత మార్పు వున్నట్లయితే వచ్చే సంవత్సరానికి ఇంకా మార్పు వస్తుందనే ఆశ వుండేదికాని ఏమాత్రము మార్పు కన్పించడములేదు. సక్రమముగా అమలుజరగాలనే ఆదుర్దా మాకు వున్నది. ఈ అలవాటును తప్పించాలని అనుకొనేవారి అభిప్రాయాలకు విలువ ఇవ్వాలని విజ్ఞప్తిచేస్తూ శెలవుతీసుకొంటున్నాను.

శ్రీ జి. వెంకటరెడ్డి:—అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ బిల్లు కాంప్రెహెన్సివ్‌గా అంటే ఆంధ్రలో 1939 యాక్టు, తెలంగాణాలో 19'6 ఫసలి అబ్కారి యాక్టును వీటిని కన్సాలిడేట్ చేసి ఆంధ్రప్రదేశ్‌కు కాంప్రెహెన్సివ్ బిల్లు తీసుకు వచ్చారు. సారాయి విషయం మాట్లాడుకొనే ముందు సారాయి త్రాగడము మంచిదా, త్రాగకపోతే మంచిదా అనే విషయం ఆలోచించక ముందు Without going into the merits of the case, I would say that in the whole world to-day, three-fourths of the population are habituated to drink. But I feel and I submit that it is not a sin to drink. I don't agree if people say that those who drink are sinners and that they cannot go to 'Swargam'. Another point is—it is also a medicated product. In all the medicines—and tonics—what you call B-Complex, B-12 and all these things some percentage–2% or 5% they are mixing and I consider it to be a medicated product. It is only when we take alcohol to the extent of 60% or 70% that it becomes an intoxicating drink and it will endanger the life of the individual. There are people in the world who are smoking. There are a number of them. Do you mean to say they are all sinners. Like that, I cannot consider people who are taking drinks as sinners. There is some necessity for them which must be taken into consideration. I am not going into merits so for as that issue is considered. ఈ యాక్టు తీసుకువచ్చిన తరువాత నేను మనవి చేయదలచుకొన్నది నేనుకూడా ఒక అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను. దీనికి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ఎప్లయి చేయాలని, పోలీసు ఆఫీసర్లకు, ఎక్సైజ్ ఆఫీసర్లకు మెజిస్ట్రీయల్ పవర్స్ ఇస్తూ కొన్ని క్లాజెస్ వరకు సి. ఆ. సి. ఎప్లయి చేశారు. నేను యాక్టు చదివాను. Some sections may be ultravires-Ultra vires కాకపోయినా — they may be struck down in the High Court and they may be taken to the High Court. What I feel is that atleast the Government ought to have sent it to the Select Committee. I am supporting this move to send this to Select Committee. So far a Police officers who are having powers under sections 35, 36, 3 , 38 are concerned, it seems they are exempted from taking cognizance of it. The police officers and all these people have got powers and they can go to search wherever there is intoxication and all those things. But there is discrimination in law. You have restricted on one point the excise officers on another point you have restricted the police officers, but there are no comprehensive powers either to the police officers or the excise officers. What you call mixing powers they are given. So whether we can with stand or not I am doubtful, it is my personal opinion you may consult the legal department you might have consulted it and probably drafted this. I am pointing out the defects which I came across while going through Section 5.

Another point which I want to point out is this. It is clearly stated in what you call the integrated Bill, this comprehensive bill that it would apply to Andhra only when we lift the prohibition. I can presume that there is every possibility in future in the next 3, 4 or 5 years can I conclude that the prohibition will also be lifted in Andhra? Probably that might the reason which they have entered in

the objects and Reasons of this Act. Whatever it may be, so far as the trees are concerned, the toddy is there in the Andhra area ఈ toddy పేరుతో ఈనాడు జరుగుతున్నదేమంటే as so many members pointed out arrack liquor is being sold. That is a dangerous point. Another point is that in the name of Ayurvedic dispensaries' this illicit liquor is being sold. I also know something about it and so many people complained. Why these people are going to Ayurvedic dispensaries we can find out· They say that we get very good drink and that it is more or less a medicated drug. I see a number of people in groups of 3 and 4 going to the medical shops I know a medical shop in Guntur I don't want to name it and people are going and taking that. We have to take that into consideration అటువంటి ద్రాక్ష పానీయం సారాయి 20 పర్సెంటు, 30 పర్సెంటు ఆల్కహాల్ పెట్టి గ్రేప్సుతో బాగా తయారుచేసిన, 10 పర్సెంటు తేడాతో కొంతవరకు సప్లయి చేస్తే మంచిదేమో అనుకుంటున్నాను. People may not go to arrack, but I feel at least when the government are going to lift this prohibition when they are relaxing certain kinds they have already relaxed to some extent let them permit manufacture of liquor with less percentage of alcohol and more of grape juices I request the Government to take initiative in this matter and give licences for people to manufacture that type of liquor.

(శ్రీ) సి. వి. కె. రావు: — అధ్యక్షా, ఈ బిల్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత్తు పానీయములు, మందుల ఉత్పత్తి, తయారీ, స్వాధీనము, రవాణా, కొనుగోలు, మానవ ఉపయోగార్థమైన మిశ్రమములు, నల్లమందు, గంజాయి ఇతర మత్తు పదార్థములు, ఆబ్కారీ సుంకాలు విధించుటకు సంబంధించిన శాసనాన్ని క్రోడీకరించి సవరించుటకు. వీటికి సంబంధించిన విషయాలను నిబంధించటానికి బిల్లు. హైదరాబాదులో ఆబ్కారీయాక్టు వుంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రొహిబిషన్ చట్టం వుంది. ఇక్కడ సారా త్రాగవచ్చు. అక్కడ అది నిషేధించబడింది. దానిమీద శాసనసభలో ఒక ఎమెండ్‌మెంట్ మంత్రివర్గం తెచ్చింది. దానిప్రకారం శిక్ష ఎక్కువ చేయటానికి, త్రాగినా తయారుచేసినా ఎక్కువ శిక్ష విధించటానికి నిర్ణయించబడింది. ఇవన్నీ చూస్తుంటే మన ప్రభుత్వం షేక్స్‌పియర్ కాలంలోకి వెళ్ళిందనిపిస్తోంది. To be or not to be అన్న స్థితికి వచ్చిందనిపిస్తోంది. ఈ బిల్లు చదివితే అర్థమవుతుంది. ఈ గవర్నమెంటు త్వరలో దివాలా తీయబోతున్నది. దివాలానుండి కాపాడుకోటానికి ఏవిధంగా ఎక్కువ పన్నులు వేయటం, సుంకముల విధింపు సమీకరణ, ఆబ్కారీ పద్ధతి అంతా వుంది. గవర్నమెంటు దివాలా తీయకుండా కాపాడుకోటానికి కొన్ని శాసనాలు రావచ్చు కాని అది పాలసీకి సంబంధించినది. నేను గవర్నమెంటును అడిగేది ప్రొహిబిషన్ వుండకూడదంటారా, ఆ పద్ధతుల్లో బిల్లు తీసుకురండి. ఆబ్కారీ యాక్టు వర్తింపచేయండి. ఏవైనా ప్రతిబంధకాలు వుంటే సవరించవచ్చు ఏమైనా యీ గందరగోళము పరిస్థితిలో దానిని పెట్టటంకంటే మేము కోరేది సెలక్టు కమిటీకి కాని లేదా పబ్లిక్ ఒపీనియన్‌కు గాని పంపాలని కోరుతున్నాను. దీనిని బట్టి ఏయే రకాల సారాయిలున్నాయో తెలుస్తోంది. అరక్ వుంది. foreign లిక్కర్ ఒకటి, ఇండియన్ లిక్కర్

ఒకటి ఉన్నాయి. దీనిలో జిన్, బ్రాండీ, విస్కీ, రమ్ యివన్నీకూడా తాగడానికి ready గా వున్నాయి ; " మేము తాగడానికి లైసెన్సు ఇస్తాము అమ్మడానికి లైసెన్సు ఇస్తాము, తరువాత export చేసేటటువంటివాళ్ళకు లైసెన్సు ఇస్తాము" అనే ఈ పద్ధతిలో యిది వచ్చింది. ఉద్దేశాలు ఏమైతేనేం ఇప్పుడు ప్రభుత్వం దీనిని సడలిస్తుందన్నమాట. అయితే ఈ లైసెన్సులు యిచ్చేటప్పుడు, కొన్ని పద్ధతులను అవలంబించదలచుకొన్నారన్నమాట. ఈ లైసెన్సులను ఇవ్వడానికి ఇది చేయడానికి అవలంబించబోయే పద్ధతి ఇప్పుడున్నటువంటి అవినీతిని పెంచడానికి, ఈ శాఖలో ఉన్న ఉద్యోగ బృందంద్వారా ఈనాడున్నటువంటి ఒకవిధమైనటువంటి బురాక్రసీని develop చేయడానికి తోడ్పడేదిగా ఉండేటట్లు కనపడుతూ వున్నది. ఇప్పుడు దీనిలో ప్రభుత్వానికి రావలసిన ఆదాయంకూడా సరిగా రాకుండా ఉండేటటువంటి లోపాలుకూడా చాలా వున్నాయి. Licence యివ్వడం manufacture కి, possession కి sale కి, purchase కి వీటన్నిటికీమాత్రం వుంది. వీటన్నిటికీ కూడా ఉండడంవల్ల తాగడానికి అని licence ఏమీ లేదు. Purchase చేస్తే అది licence అన్నమాట. అయితే ఈ పద్ధతిలో ప్రభుత్వం తన policy ని ఒక నిర్దిష్టమైన మార్గంలోకి రాకపోవడం విచారకరం అధ్యక్షా. ఇవన్నీ యిలా వుండగా clause 22 cut "levy of excise duty or contravailing duty on excisable articles" అని అన్నారు అంటే ఏవిధమైనటువంటి duty అది ? అంటే దీనినిబట్టి వారు తమయొక్క ఆయుధాలకు పదును పెట్టుకుంటున్నారన్నమాట. ఎక్కువ పన్నును విధించడానికి పూనుకుంటున్నారు. 29 వ క్లాజు చాలా వింతైనటువంటి క్లాజ్ అంటే — ఎక్కడైతే licence లు యిస్తారో, ఎక్కడైతే permit లు యిస్తారో అక్కడ ఆఫీసు ఒకటి ఏర్పాటు చేయాలని.

శ్రీ వి. సత్యనారాయణరావు :— అధ్యక్షా, Duty city లో వుందండి.

శ్రీ సి. వి. కె. రావు :— ఇందులో amount fix చేయలేదండి. You are going to fix it up later on. కనుక clause 29 లో ఆలైను క్రింద ఆవిధంగా వున్నది. మొత్తం మీద ఈ బిల్లు యొక్క ఉద్దేశ్యం నిజంగా prohibition ను సడలించాలనే అయినప్పటికీ కూడా ఆ prohibition వల్ల వచ్చినటువంటి అనర్థాలు....

Mr. Speaker :—I do not know whether he has given amendments to clauses. Please go through those clauses. When the clauses are taken up, if there are any amendments or suggestions, he can speak at the time of clause-war discussion.

Sri C. V. K. Rao :—I am taking the Bill as a whole Sir . .

Mr. Speaker :—But he is speaking on the clauses.

శ్రీ సి. వి. కె. రావు :— కనుక ప్రతి చోటా అమ్మేచోటా, export చేసే చోటా, ఈ డిపార్టుమెంటు వారు ఒకరకమైనటువంటి ఆఫీసు పెట్టుకోదలచుకున్నారన్నమాట. కనుక ఈ బిల్లు నిజంగా లంచగొండితనాన్ని ఎక్కువ చేస్తుందా ? ప్రభుత్వ ఆదాయం కూడా దీనివల్ల సరిగా వచ్చేటట్లుగా వుండదు. వీటన్నిటివల్ల ఇది చాలా లోపభూయిష్టంగా వుంది. Public opinion కు కూడా పంపించడం కూడా మంచిదని నేను భావిస్తున్నాను.

శ్రీ ఎ. భాస్కరరావు (ఒంగోలు) :—అధ్యక్షా, ఈ బిల్లు యొక్క ఉద్దేశాలలో ఈ మాటలు వాడబడి వున్నవి. ఇది అమలులోనికి వచ్చిన వెంటనే తెలంగాణా ప్రాంతానికి వర్తించును, ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధాన్ని తొలగించినప్పుడు మాత్రమే ఆ ప్రాంతానికి వర్తించును. ఈ రెండవ భాగం బహుశః ప్రతిపక్షాలకు అనుకూలంగా వుండవచ్చునని భావిస్తున్నాను. మాకు మాత్రం ఈ భావం అంతమవ్యంగా వున్నట్లు కన్పించడం లేదు. అయితే ప్రస్తుత స్థితిలో తెలంగాణా ప్రాంతంలో మద్యనిషేధం అమలులో లేకపోవటం, ఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధం అమలులో వుండటంవల్ల ఈ పరస్పర విరుద్ధమైనటువంటి clarification యివ్వవలసి వచ్చిందేమోనని నేను అభిప్రాయ పడుతున్నాను. అంతేకాక విశేషమేమంటే ఈ రమ్యమైన వగైరా రుచి చూడమని వాదించిన గోపాలకృష్ణయ్యగారికి కాంగ్రెసు సభ్యుల సలహా యివ్వడం మద్యనిషేధాన్ని అసలు జరపాలనే కాంగ్రెస్ సభ్యులుండగా మద్యనిషేధం ఎత్తివేయాలని చెప్పి ప్రతిపక్ష సభ్యులను రమ్యమైన వగైరా రుచి చూడమని సలహా యివ్వడం మరి రుచి తెలియని సభ్యులేమో prohibition ను ఎత్తి వేయాలని చెప్పడం, రెండూ కూడా పరస్పర విరుద్ధంగానే వున్నట్లు కన్పిస్తున్నాయి. కాబట్టి ఈ సభలో మద్యనిషేధం కట్టుదిట్టంగా అమలు జరపాలనే సెక్షను ఒకటున్నీ—పార్టీలతో నిమిత్తం లేకుండా—మద్యనిషేధం ఎత్తి వేయాలనే సెక్షన్ ఒకటి, రెండూ open చేస్తే ఏమైనా ఈ subject కు సంబంధించినా న్యాయం, తేలుతుందనే అభిప్రాయం కల్గుతున్నది. ఏమైనా ప్రభుత్వం పైపు నుంచి కొన్ని విదేశ సారాయిలను మన దేశానికి దిగుమతి చేసుకోడం, వాటికి పర్మిట్లు యివ్వడం, లైసెన్సులు యివ్వడం, అమ్మడానికి ఏర్పాట్లు చేయడం, ఈ పద్ధతి చూసినట్లయితే మద్యనిషేధం పూర్తిగా అమలు జరపడమే కాక ప్రస్తుత విధానం ద్వారా మనం ధనం సంపాదించడానికి ఏర్పాటు చేసిన పరిస్థితి కన్పిస్తున్నది. అదొకటే కాకుండా యింకొకటి 18 వ clause లో ఈ ఆబ్కారీ చెట్లు అనే నిర్వచనం క్రింద ఖర్జూరం, ఈత బగానీ, సాగో, సేంధి కట్టు చెట్టు ఈ వగైరా చెట్ల నుండి వచ్చినటువంటి మధుర రసాన్ని పులియబెట్టినందువల్ల సారాయవుతుంది కదా, ఈ మధుర రసాన్నే మనం బెల్లంగానో చక్కెరగానో మార్చి ప్రతిపక్ష సభ్యులు ఏ ఆదాయం కావాలని మద్యపాన నిషేధాన్ని ఎత్తి వేయాలంటున్నారు ఆ ఆదాయాన్ని, ఈ మధుర రసం ద్వారా తయారయ్యే మంచి వస్తువుల ద్వారా సంపాదించడానికి ప్రయత్నించినట్లయితే యింకా ఎక్కువ ఆదాయాన్ని రాబట్టడానికి మాత్రమే కాకుండా సమాజానికి ఏదోషమైతే కల్గుతుందో ఆమదాన్ని తొలగించినందువల్ల, ఆదోషనివారణ కూడా కల్గుతుంది. అందువల్ల ఈ చట్టాన్ని వీలయినంత వరకు మార్చి ఈ మధుర రసాన్ని సరైనటువంటి ఆహారపదార్థాలుగా తయారు చేయడానికి వీలుగా ఉండేటట్లు చేయాలి. మంచి రకమైన ఆహార పదార్థాల ఉత్పత్తి ఆపేదానికి మాత్రమే దీనిని వర్తింపచేసి విదేశీ సారాయిని దిగుమతి చేసుకోడాన్ని నిషేధించి, లైసెన్సులు, పర్మిట్లు వగైరా యివ్వడాన్ని నిషేధించినట్లయితే ఈ చట్టానికి సరైన న్యాయం కల్గుతుందని మీకు మనవి

చేస్తున్నాను. ఏమైనా ప్రస్తుత పరిస్థితిలో ప్రతి పక్షాలు కోరినటువంటి ఆదాయం చేకూరడానికి కనీసం తెలంగాణాలోనైనా వర్తింప చేయడానికి ఈ బిల్లు అనుమతిస్తూ వుంది. కనుక దీనిని, ఈ దోషం ఆంధ్రప్రాంతానికే మాత్రం వర్తించకుండా చేయాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటాను. "జైహింద్"

శ్రీ కె. సోమేశ్వరరావు (నిడుమోలు) :—అధ్యక్షా ! ఈరోజు ప్రవేశ పెట్టినటువంటి ఈబిల్లు నిజంగా ప్రజాభిప్రాయానికి పంపించినట్లయితే చాలా బాగుంటుందని చెప్పి నేననుకుంటున్నాను. ఒక్కప్రక్కన ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధాన్ని అమలు జరుపుతూ, మళ్లీ యిప్పుడు తీసుకు వచ్చినటువంటి ఈ చట్టాన్ని ఆంధ్రప్రాంతానికి కూడా వర్తించేటట్లు చేయడం అంటె అక్కడ వున్నటువంటి మద్యనిషేధాన్ని అమలు జరుపుతారా అది సరిగా అమలు జరగదా అనే అనుమానం కలుగుతుంది. ముఖ్యంగా చూచినట్లయితే ఆంధ్రప్రాంతంలో ఈమద్య నిషేధం అమలు కాకపోవడానికి కారణమేమైనా వుందా అని ఆలోచించి నపుడు కొంతమంది తాగే వారు; కొంతమంది బ్రాండి వగైరా పై తరగతుల వారి జనాభా. తాగే జనాభా ఎక్కువ వుండడం వల్ల సారాయి కాచే వాళ్లకు రికమెండు చేయడం. పట్టుకున్నా కేసులను వాళ్లు సక్రమంగా అమలు జరుపక పోవడం కూడా జరుగుతున్నది. ఒక ప్రక్క చూసినట్లయితే సారా బట్టీలుపెట్టి కాచేటటువంటి 10 మందికి కలిపి నలుగుర్నో, ముగ్గుర్నో కలిపి ఏజంట్లుగా పెట్టుకుంటూ, వాళ్ళమీద కేసేదైనా నమోదు చేసేటట్లయితే, అక్కడ వుండే టటువంటి సబ్-ఇన్‌స్పెక్టరు కానివ్వండి, లేకపోతే డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఆఫీసరు కానివ్వండి. వాళ్ళందరూ కలిసి ఆ 4 రు, ముగ్గుర్లో, ఒక్కతని పేరుతో నమోదు చేసి, మేజిస్ట్రేటు కోర్టులో పడేసి అవే లెక్కల కోసం పంపిస్తూ వుంటారు గవర్నమెంటుకు ఈ రకమైనటువంటి అన్యాయాలు మాత్రం పూర్తిగా జరుగు తున్నాయి అధ్యక్షా. ఆంధ్రప్రాంతంలో వున్నటువంటి తాటిచెట్లను గీసే వాళ్లందరూ complete గా పులి కల్లునే తప్ప తీపి కల్లును ఎప్పుడూ అమ్మరు. గీసినటువంటి కల్లును కూడా లేబరు కాలనీలు వున్నచోటు లేకపోతే యింకా ఏదైనా మధ్య తరగతి ప్రజలున్నచోటు చిన్న చిన్న పాకలు వేసి అమ్మడం కూడా జరుగుతోంది. ఈ రోజున ఆ కల్లు సారాలను సక్రమంగా, పూర్తిగా నిషేధించేటట్లు అమలు జరపాలంటే ప్రభుత్వం వున్నటువంటి చోటనే ఇంకొక పద్ధతిలో కూడా ఎక్కువ కట్టు దిట్టం చేసి అసలు డబ్బుగా జరిమానా వేయడం కంటే తాగిన వారి దగ్గర నుంచి కాచే వారి వరకు కూడా తప్పకుండా జైలు శిక్షను విధించే పద్ధతి ఏదైనా పెడితే తప్పకుండా బాగా వుంటుందని మనవి చేస్తున్నాను. ఏదో కొంత డబ్బు జరిమానా అనేసరికి మరి ఆ జరిమానా పడి నపుడు వెనుక వుండే ఒక పెద్దాయన 5 వేలు కానివ్వండి,4 వేలు కానివ్వండి ఆ డబ్బు యిచ్చి కేసులలో ఈ విధంగా చేస్తున్నారు. అసలు నేరంచేసే వారొకరు, కేసు పెట్టేది యింకొకరిపైన. చాలా బీద వాళ్లు యిటువంటి దానికి కూడా డబ్బుకు లోబడిపోయి ఆరకమైనటువంటి కేసులకు అంగీకరిస్తున్నారు. ఇక prohibition శాఖలోని ఉద్యోగులున్నారు ; అక్కడ కానిస్టేబులు దగ్గర్నుంచి District Officer వరకు కూడా వాళ్ళకు మామూళ్లు ఒక్కొక్క area కి

యిన్ని వేల రూపాయలని యివ్వవలసి వుంటుంది. ఆ ప్రకారంగా ఒక నెల అంత మామూలు కాకపోయి నట్లయితే వెంటనే ఆ area లో raid చేయడం రెయిడ్ చేసిన తరువాత కేసులు బనాయించడం, ఆ కేసులలో కూడా అసలు కాచే వాడిని, తాగే వాడిని పెట్టక పోవడం, వేరే ఎవళ్లనో మద్య వాళ్లను పెట్టడం కూడా జరుగుతుంది. అందువల్ల ఈ చట్టాన్ని పూర్తిగా అమలు జరిపి ఆంధ్ర ప్రాంతమునకు ఈ బిల్లును వర్తింప చేయడం అంత సమంజసంగా ఉండదని ముఖ్యంగా మనవి చేస్తూ ఈ కల్లు సారాకు సంబంధించిన చట్టంలో వున్నటువంటి లోపాలను సరిదిద్ది ప్రభుత్వం వారు కట్టుదిట్టాలు చేయవలసిందని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Speaker :—The House is adjourned to 8-30 A. M. day after-tomorrow.

The House then adjourned till Half-Past Eight of the clock on Monday, the 15th July, 1968.